ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి భువనగిరి



20

ఆదివారం ● 20 ఆగస్టు 2017

చెట్ల పెంపకానికి
మార్కులు

- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల భాగస్వామ్యం
- 12 మందితో ట్రీ బ్రిగేడియర్స్ కమిటీ
- భాగస్వామ్య విద్యార్థులకు 20 మార్కులు
- ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు 5,18,184 మంది విద్యార్థులు
- 4,91,935 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

8



జీఎస్టీ..?



(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)
దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం.. ఇక ఎక్కడకు వెళ్లినా ధరల్లో తేడాలు ఉండవు.. వస్తు సేవల పన్నులతో ధరలు దిగివస్తాయని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊదరగొట్టాయి.. వస్తు సేవల పన్నుల(జీఎస్‌టీ) విధానాన్ని జూలై 1 నుంచి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అట్టహాసంగా ప్రారంభించింది. జీఎస్టీ అమలు ప్రారంభమై 50 రోజులకు చేరినా.. అమలు చేయాల్సిన అధికారులకు.. వస్తువుల ఎగుమతులు, దిగుమతులు చేసుకుంటున్న వ్యాపారులకు.. కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు స్పష్టమైన అవగాహనలేక అయోమయానికి గురవుతున్నారు. వస్తు, సేవల పన్నుల చెల్లింపులు మొత్తం అస్తవ్యస్తంగా మారాయి.

6

- అమలు అస్తవ్యస్తం
- బిల్లులు లేకుండానే అమ్మకాలు..
- వ్యాపారులపై కొరవడిన నియంత్రణ
- జీరో సరుకులపై దుకాణాల్లో తనిఖీలే లేవు..
- రిటర్న్స్ దాఖలుకు తెరచుకోని పోర్టల్స్..
- అధికారులకే అవగాహన లేమి..

2019లో బీజేపీదే అధికారం

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

6లో...



విలేకరులతో మాట్లాడుతున్న లక్ష్మణ్



కిలిమంజారో పర్వతంపై ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల లోగోను ప్రదర్శిస్తున్న అరుణ్, శ్రీ కుమార్ (ఫైల్)

అరుణ్, శ్రీకుమార్

- కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన ఎస్ఎల్ఎన్ఎస్ విద్యార్థులు
- ఎవరెస్టే తదుపరి లక్ష్యంగా సాధన
- పట్టుదలతోనే విజయ తీరాలకు... : అరుణ్, శ్రీకుమార్

గిరిపుత్రులు

(భువనగిరి టౌన్)
ఎంతటి లక్ష్యమైనా పట్టుదల ఉంటే సాధించలేనిది లేదని నిరూపించారా గిరిజన విద్యార్థులు. వ్యవసాయ అధారిత పేద కుటుంబాల్లో జన్మించినా మొక్కవోని దీక్షతో ఆఫ్రికా ఖండంలోని 19,431 ఫీట్ల ఎత్తయిన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేశారు. భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న నల్లగొండ జిల్లా డిండి మండలానికి చెందిన పాట్లావత్ అరుణ్ నాయక్, నాగార్జునసాగర్‌కు చెందిన పొట్లిమా శ్రీకుమార్ నాయక్‌లు ఇద్దరూ ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఎవరెస్ట్ వరకూ తీసుకెళతామంటున్నారు...

ఉద్యోగులు మెరుగైన
సేవలందించాలి

- అవినీతికి పాల్పడి అభాసుపాలు కావద్దు
- ప్రభుత్వాధికారుల ఈ-లెర్నింగ్ శిక్షణలో కలెక్టర్ అనితారామచంద్రన్

20లో...



20

యాదాద్రిలో భక్తుల
సందడి

స్వామికి ఘనంగా నిత్యోత్సవాలు...

త్రిదండి చినజీయర్‌ను కలిసిన యాదాద్రి ఆలయ అర్చకులు, అధికారుల బృందం

"గతంలో ఖాళీ సమయంలో యువత మైదానాల్లో ఆటలాడటమో.. న్యూస్ పేపర్ చదవడమో.. సినిమాకు వెళ్లడమో .. కబుర్లు చెప్పుకోవడమో చేసేది. వాటిపైనే ఆసక్తి చూపేది. ప్రస్తుతం ట్రెండ్ మారింది. ఇప్పుడంతా వేగాన్ని కోరుకుంటోంది... స్పీడ్.. స్పీడ్.. ఇంటర్‌నెట్ వినియోగించడానికి యువత పోటీపడుతోంది. హైస్పీడ్ బ్రాండ్ బ్యాండ్, వైఫై, 3జీ, 4జీ హవా నడుస్తోంది. నిన్న మొన్నటి వరకు ఇంటర్‌నెట్ సేవల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెట్ సెంటర్లకు యువకులు వెళ్లేవారు. ప్రస్తుతం ఇంటి నుంచే ఇంటర్‌నెట్ సేవలను పొందుతున్నారు. అరచేతిలో ప్రపంచాన్ని అందించే వివిధ రకాల మోడల్స్, మొబైల్స్ వినియోగం ఊపందుకోంది. యువతనే కాదు.. చిన్నా, పెద్దా, ఆడ, మగా తేడాలు లేకుండా ఇంటర్‌నెట్ వినియోగం వైపు ప్రతీ ఒక్కరూ మొగ్గు చూపుతున్నారు. నగరాలు, పట్టణాలతోపాటు పల్లెల్లో కూడా నెట్ సేవలు అందుబాటులోకి రావడంతో నెట్ వినియోగం ఎక్కువైంది."

-భూదాన్‌పోచంపల్లి



ట్రెండ్ మారింది



● 3జీ..4జీ.. జెట్‌స్పీడ్! ● ఇంటింటా వైఫై
● యువత చేతిలో స్మార్ట్‌ఫోన్లు
● వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, గుగూల్, ఈ-మెయిల్స్‌తో బిజీ

పెళ్లిళ్లు, పేరంటాలు.. విందులూ.. వినోదాల్లో ఎక్కడ ఉన్నానెట్ వినియోగం ఆగడం లేదు. గుంపుగా ఉన్నా.. ఒంటరిగా ఉన్నా యువత తమ వేళ్లను స్మార్ట్ ఫోన్‌లో టచ్ చేస్తూ దూరాన ఉన్న స్నేహితులు, బంధువులతో సోషల్ మీడియాలో ద్వారా ముచ్చట్లు పెడుతున్నారు. సెలబ్రిటీలతో సెల్ఫీలు దిగుతూ ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో అప్‌డేట్ చేస్తూ హల్‌చల్ చేస్తున్నారు.

అలుపెగరని ఆటలు..

గతంలో పెరటి తోటలు.. వాకిళ్లు, ముంగిళ్లు.. రహదారులు, వీధి మలుపులు.. పొలాలు.. మామిడి తోటలు.. ఇలాంటి స్థలాల్లో ఆటలు ఆడడానికి యువత ఆసక్తి కనబరిచేది. కబడ్డీ, ఖోఖో, చార్‌పల్లి, గిల్లీదండా, వాలీబాల్, ఫుట్‌బాల్ లాంటి ఆటలను ఆడేవారు. ప్రస్తుతం వినూత్న రీతిలో మొబైల్ మైదానంలో అలుపెరగని ఆటలను యువత ఆడుతోంది. యాంగ్రీ బర్డ్స్, జ్యూయెల్ కిట్స్, బైక్‌రేస్, కార్ రేస్, టెంపుల్ రన్ ఆటలు ఆడుతున్నారు. వీటిని చిన్నారులతో పాటు పెద్దలు కూడా ఆడుతున్నారు. గంటల తరబడి ఈ ఆటల్లో లీనమవుతున్నారు.

మోడమ్‌లకు పెరిగిన గిరాకీ..

అతి తక్కువ ధరతో ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని అందించే మోడమ్‌లకు సైతం గిరాకీ పెరిగింది. ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల కంపెనీలు నెట్ మోడమ్‌లు అందుబాటులో ఉన్నాయి. 2జీ, 3జీ, 4జీలతో 10జీబీ, 20జీబీ డాటాను ఉచితంగా అందించే పలు రకాల మోడమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో డేటా కార్డుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కో మోడమ్ కనెక్షన్‌కు రూటర్లను అమర్చుకొని స్మార్ట్‌ఫోన్‌తో పాటు, ల్యాప్‌టాప్, ట్యాబ్, డెస్క్‌టాప్‌లకు నెట్ సేవలను యువత పొందుతోంది.



ఉర్రూతలూగిస్తున్న వైఫై...

ఇంటర్‌నెట్ సౌకర్యాలను మరింత వేగవంతంగా అందించడానికి వైఫై (వైర్‌లెస్ ఫిడిలిటీ) వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. వైఫై అంటే యువత ఉర్రూతలూగుతోంది. కొన్ని శిక్షణా కేంద్రాలు, విద్యా సంస్థలు, హాస్టళ్లు, వైద్య సంస్థలు, వాణిజ్య కాంప్లెక్స్‌లు ఇక్కడ వైఫై ఫ్రీ అని బోర్డుపెట్టి వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫ్రెండ్స్‌తో చాటింగ్ చేసేందుకు వైఫై ఫ్రీ సౌకర్యాన్ని నిర్వాహకులు అందిస్తున్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు, హోటళ్లలో కూడా ఉచిత వైఫై అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా యువత ఎప్పుడికి వెళ్లినా కనెక్ట్ అవుతూ ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్నారు.

పెరిగిన ఆన్‌లైన్ షాపింగ్..

నెట్ ద్వారా ఆన్‌లైన్ వ్యాపారానికి జవసత్వాలు వచ్చాయి. వేలాది రూపాయలు గృహోపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ఆన్‌లైన్ కొనుగోలు చేయడానికి అనేక ప్రముఖ సంస్థలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేసుకుని వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. మనకు ఏ వస్తువు అవసరమో ఒక్కక్లిక్ చేస్తే చాలు అన్ని రకాల వస్తువులు అందుబాటులోకి ఉంటున్నాయి. వాటి ధర మనకు నచ్చి ఆర్డర్ ఇస్తే చాలు నాలుగైదు రోజుల్లో ఆ సంస్థల ప్రతినిధులు ఆవస్తువుతో మన ముంగిట్లో ఉంటున్నారు.

నెట్ సెంటర్లలో తగ్గిన సందడి..

స్మార్ట్ ఫోన్ వినియోగం అందుబాటులోకి రావడంతో నెట్ సెంటర్లలో సందడి తగ్గింగి. మొన్నటి వరకు ఇంటర్‌నెట్ కావాలంటే నెట్ సెంటర్లకు వెళ్లేవారు. ప్రస్తుతం మొబైల్స్‌లోనే హైస్పీడ్ నెట్ అందుబాటులోకి రాకవడంతో స్మార్ట్‌ఫోన్ల ద్వారా తమ పనులను చక్కబెట్టుకుంటున్నారు. దీంతో నెట్ సెంటర్లకు గిరాకీ తగ్గింది. దాదాపు ప్రతి పది మందిలో ఆరుగురికి స్మార్ట్ ఫోన్ ఉంటోంది.



పల్లెల్లో ప్రతి ఇంటికీ విద్యుత్ సౌకర్యం

-నాయిని రుక్మారెడ్డి, విద్యుత్ డీఈ, దేవరకొండ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి: గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారా?
డీఈ : దీన్‌దయాల్ ఉపాధ్యాయ, గ్రామజ్యోతి యోజన (డీడీయూజీజేవై) పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 125లకే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నాం.
ఆంధ్రజ్యోతి : డీడీయూజీజేవై పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి?
డీఈ : విద్యుత్ సరఫరా లేనివారు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, రూ.125 చెల్లించాలి. మేము విద్యుత్ కనెక్షన్, మీటర్, ఎల్‌ఈడీ బల్బులు ఉచితంగా అందచేస్తాం.
ఆంధ్రజ్యోతి : దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారు?
డీఈ : దేవరకొండ నగరపంచాయతీకి రూ.6కోట్ల 46లక్షలు ఇంటిగ్రేడెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీం కింద నిధులు మంజూరయ్యాయి. త్వరలో పరిష్కరిస్తాం.
ఆంధ్రజ్యోతి : ఇంటిగ్రేటెడ్ పవర్ డవలప్‌మెంట్ స్కీంతో ఎలాంటి అభివృద్ధి చేపడుతున్నారు?
డీఈ : ఐటీడీఎస్ నిధులతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం, పాత స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించడం వంటి చర్యలతో పాటు దేవరకొండ పట్టణానికి ఎల్‌ఈడీ బల్బులతో వెలుగులు అందించనున్నాం.
ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో లోవోల్టేజీ సమస్య పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?
డీఈ : డివిజన్‌లో విద్యుత్ లోవొల్టేజీ సమస్య పరిష్కరించడానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.
ఆంధ్రజ్యోతి : సిబ్బంది కొరత ఉందా?
డీఈ : డివిజన్‌లోని అన్ని మండలాలలో విద్యుత్ ఏఈలు ఉన్నారు. కొంత సిబ్బంది కొరత ఉంది.
ఆంధ్రజ్యోతి:విద్యుత్ బకాయిల వసూళ్ల మాటేమిటి?
డీఈ : దేవరకొండ డివిజన్‌లో గతనెల రూ.2 కోట్ల 72 లక్షల బకాయిలకుగాను రూ. 2 కోట్ల 39 లక్షల బకాయిలు వసూలు చేశాం. పాత బకాయిలను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వసూలు చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి : కొండమల్లేపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తు కేంద్రం పనిచేయడంలేదన్న మాటేమిటి?
ఆంధ్రజ్యోతి : రైతులకు ఎన్ని గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు?
డీఈ : రైతులకు నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. విద్యుత్ కోతలేదు.

- దేవరకొండ

మన దేవాలయం

నిజాం కాలం నాటి శ్రీ భవానీ శంకర ఆలయం



వలిగొండ: మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో నైజాంకాలంలో నిర్మితమైన శ్రీ భవానీ శంకర స్వామి దేవాలయంలో భక్తుల కోర్కెలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందింది. శివుడి లింగాకారంలో కొలువుదీరి భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నాడు. రాజాపేట,సంస్థాన్‌నారాయణపురం సంస్థానాధీశులు రాజా వెదిరె వెంకటనారాయణరెడ్డి,రాజరాజ జశ్వంత రావులు ఈ ఆలయాన్ని నిర్మించారని ప్రచారంలో ఉంది. ఈ శివాలయం చుట్టూ రాతితో చెక్కబడిన మూడు పొడవైన ధ్వజస్తంభాలు ఉన్నాయి.ఇక్కడే ఆంజనేయ స్వామి, పరశురాముడు, శ్రీమన్నారాయణ ఆలయాలు కూడా ఉన్నాయి. భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.

ఆలయాన్ని అభివృద్ధి చేయాలి



భక్తుల ఆదరణ ఉన్న ఈ ఆలయ ఆలనా పాలనా చేసేవారు ఎవరూ లేరు. భూగర్భంలో కలిసిన కోనేరును వెలికితీయాలి. శివాలయాన్ని అభివృద్ధి చేయాలి. ఈ ఆలయాన్ని దూప, దీప, నైవేద్య పథకంలో ప్రభుత్వం చేర్చాలి.

- జంగం శంకర్, పూజారి

రోజువారీ వేతనాలతో స్కావెంజర్ల అవస్థలు

ఉద్యోగ పర్వం

చౌటుప్పల్ రూరల్: గురుకుల పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న స్కావెంజర్లు చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో రెండు, మూడు దశాబ్దాలుగా పనిచేస్తోన్న స్కావెంజర్ల ప్రతి రోజూ ఉదయం మ రుగుదొడ్లను శుభ్రపర్చడం, పాఠశాలల్లో గడ్డి పీకడం, ఊడ్చడం, జారకుండా స్నానాల గదులను శుభ్రం చేయడం, విద్యార్థుల తరగతి గదులను తడి దుస్తులతో శుభ్రం చేయడం వంటి పనులను చేస్తున్నారు. రోజంతా పాఠశాలలో పనిచేస్తునన్నా రోజువారి వేతనం కింద నెలకు రూ.6నుంచి రూ.7వేలు జీతం వస్తోంది. ఈ జీతాల నుంచే యాసిడ్,ఫినాయిల్ సీసాలు కొనుగోలు కోసం రూ.2వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. హెల్త్ కార్డులు లేనందున సొంత డబ్బుతోనే వైద్యం చేయించుకోవాల్సి వస్తోంది అని వారు వాపోతున్నారు.

పర్మినెంట్ చేయాలి



గురుకుల పాఠశాలలో 20 ఏళ్లుగా స్కావెంజర్‌గా పని చేస్తున్నాను. మరుగుదొడ్లు శుభ్రం చేస్తా. ఉదయం నుంచి రాత్రి వరకు పాఠశాలలోనే ఉంటూ వెట్టి చాకిరి చేస్తున్నా.. రోజు వారి వేతనమే ఇస్తున్నారు. తరచూ అనారోగ్యం బారిన పడుతున్నాం. ప్రభుత్వం మమ్మల్ని పర్మినెంట్ చేసి ఆదుకోవాలి.

- ఈసం పెంటమ్మ, కార్మికురాలు

దూర విద్యలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు: ఆచార్య నాగార్జున యూని వర్సిటీ దూర విద్య కేంద్రంలో ప్రథమ సంవ త్సరంలో చేరేందుకు ఈనెల 30లోగా దరఖా స్తు చేసుకోవాలని మోత్కూరు సాయిరాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బుక్క కమలాకర్ కోరారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెస్సీలో కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్, మ్యాథ్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకాం అ కౌంటింగ్, బ్యాంకింగ్, ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, బీఎస్సీలో ఎంపీసీ, బీజడ్‌సీ, బీఎల్‌ఐసీ, బీఏ, బీకాం కోర్సులను అందిస్తుందని తెలి పారు. వాటిల్లో చేరేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివ రాలకు 9985519124లో సంప్రదించాలని కోరారు.

కామినేని దంతవైద్యుల ఇంటింటి చికిత్స

అడ్డగూడూరు: నార్కట్‌పల్లి కామినేని దంతవైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్లు మండలంలోని ధర్మారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో శనివారం ఇంటింటికి వెళ్లి దంత సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించారు. కొందరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్వోలు మధు, అసన్‌అలీ, డాక్టర్లు సురేష్, చంద్రశేఖర్, శ్రీజ, హరిణి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో

మోత్కూరు: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ బీజేపీ మూడేళ్ల పాలనలో దళితులు, మైనార్టీలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గోరక్షక పేరుతో ప్రజలపై ప్రైవేట్ సైన్యాల దాడులు పెరిగాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న ప్రధాని మోదీ మూడేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు గుండు వెంకటనర్సు, బొడ్డుపల్లి మైసయ్య, నాయకులు కూరెళ్ల రాములు, బి.వెంకన్న, బి.నారాయణ, కె.సైదులు, ఆనంద్, నర్సింహ, వేణు, విజయ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

ముసురుకుంది..

మోత్కూరు: పూర్వపు రోజుల్లో మోటలు కొట్టే కాలంలో బొక్కెనకు, తొండానికి చిల్లులు పడి నీరు కారుతున్నా కొందరు రైతులు కొత్తవి కొనలేక అలానే కొట్టేవారు. అప్పుడు తోటి రైతులు 'దోణి పారదు.. దొయ్య నిండదు' ఏమి చేత నీది అని అంటుండేవారు. ఇప్పుడు వరుణ దేవుని పరిస్థితి కూడా అలానే ఉంది. దోణి పారదు..దొయ్య నిండదు అన్న చందంగా మోత్కూరుతో పాటు పలు మండలాల్లో శనివారం ఉదయం పది గంటల నుంచి రాత్రి వరకు ముసురు కురుస్తూనే ఉంది. ఈ ముసుర్లతో వీధుల్లో తిరిగేవారు, వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల పత్తి చేలు ఆకు ముడత, రేగడి నేలల్లో తేమ పెరిగి ఆకురాల్చడం లాంటి రోగాలతో దెబ్బ తింటున్నాయి. ఈ ముసుర్లు ఎండిపోతున్న వరినాట్లకు కొంత మేలు చేస్తున్నప్పటికీ నల్లరేగడి భూముల్లో వేసిన పత్తి చేలు మాత్రం దెబ్బతింటాయంటున్నారు రైతులు. రోజంతా ముసురు కురియడంతో పశువులు, గొర్రెలు, మేకలు మేతకు వెళ్లలేక ఇబ్బంది పడ్డాయి. తుఫాను ప్రభావంతో ఈ ముసురు ఎన్ని రోజులు ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షం కురిస్తే చెరువులు, కుంటలు నిండి బావులు, బోర్లలో భూగర్భ జలాలు పెరిగి ప్రయోజనముండేదని పేర్కొంటున్నారు. ఈ వచ్చీరాని ముసురుతో ఏం ప్రయోజనమని రైతులు వాపోతున్నారు.



వర్షంలో మొక్కజొన్న కంకులకు గిరాకీ



ముసురుతో చిత్తడిగా మారిన ఓ వీధి

జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

అడ్డగూడూరు: నల్లగొండలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అడ్డగూడూరులో విలేకరులు తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి హేయమైనచర్యన్నారు. కార్యక్రమంలో విలేకరులు బాలకృష్ణ, కడియం నాగయ్య, బీసు రాజశేఖర్, మారోజు మల్లయ్య, మధు, కనకయ్య, వెంకన్న, విద్యాసాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

మర్యాల, బొడ్డుగూడెంలో చోరీ

● రూ. లక్ష 15వేల నగదు, బంగారం అపహరణ



మర్యాల గ్రామంలో దొంగలు తెరిచిన బీరువా



బొడ్డుగూడెంలో..

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్యాల గ్రామానికి చెందిన ప్యారారం కృష్ణ శుక్రవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా చందుపట్ల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి శనివారం తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో ఉన్న బీరువా తాళం తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీరువాలో ఉన్న 55వేల నగదు, తులంన్నర బంగారు చెవి కమ్మలు, 20తులాల వెండి పట్టుగొలుసులు ఎత్తుకెళ్లారని పోలీసులకు తెలిపాడు. దొంగతనంపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకట్ తెలిపారు.

అడ్డగూడూరు: మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో పట్టపగలే చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కేసారపు ప్రతాపరెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ప్రతాప్‌రెడ్డి మధ్యాహ్నం సమయంలో ఎరువుల కోసం ఇంటికి రాగా తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా గుర్తించాడు. దొంగలు ఇంటి తాళం పగులకొట్టి బీరువాలో దాచిన నాలుగు తులాల బంగారు గొలుసు, మూడు తులాల పుస్తెలతాడు, మరో మూడు తులాల నల్లపూసల గొలుసుతో పాటు రూ.80 వేల నగదు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామన్నపేట సీఐ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మధుర స్మృతులను సజీవంగా ఉంచేది ఫొటోగ్రఫీ

మోత్కూరు: ఎన్నో మధర స్మృతులను ఫొటోగ్రఫీ సజీవంగా ఉంచుతుందని ఫొటోగ్రాఫర్ల యూనియన్ మండల అధ్యక్షుడు గుండు శ్రీను అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మోత్కూరు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు ఫొటోగ్రాఫర్లు ఆ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఆధునిక పరికరాల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున ప్రభుత్వం కెమెరా పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి ఫొటోగ్రాఫర్లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎలిమినేటి నాగరాజు, గొడిశాల రమేష్, జిక్కి, మందుల సురేష్, రాజశేఖర్, మహేష్, ప్రవీణ్, సాజిత్, శేఖరాచారి, మహేష్, శ్రీకాంత్, విష్ణు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేదే ఫొటోగ్రఫీ అని మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కడియం నాగయ్య అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సం దర్భంగా శనివారం మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సురేందర్, మధు, మల్లయ్య, నాగరాజు, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

అక్రమ సిలిండర్ల పట్టివేత

చౌటుప్పల్: అక్రమంగా నిల్వ ఉంచిన ప్రభుత్వ రాయితీ సిలిండర్లను శనివారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన తాడిచెట్టి శ్రీధర్ ఇంట్లో నిల్వ ఉంచిన 17సిలిండర్లు, దాచేపల్లి రఘు ఇంట్లో రెండు సిలిండర్లు, ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. శ్రీధర్ ప్రభుత్వ రాయితీ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లలోకి అక్రమంగా రిఫిల్లింగ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ చలమంద రాజు, ఎస్‌ఐ గౌస్‌లు పాల్గొన్నారు. కేసును సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

టీ-మాస్ ఫోరం సమావేశాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి టౌన్: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్ ఫోరం) ఈ నెల 29న భువనగిరిలో నిర్వహించే ఆవిర్భావ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు మేడి పాపయ్య, పైళ్ళ ఆశయ్య తెలిపారు. శనివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో రమేశ్, బెలిదె కృష్ణ, గణేష్ నాయక్, బాలరాజుగౌడ్, రాంచంద్రయ్య, నర్సింహస్వామి, మల్లేశం, ఇక్బాల్ చౌదరి, శ్రీనివాస్ నేత, రాజు, భట్టుపల్లి అనురాధ, రత్నపురం పద్మ, రేష్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంగళ్ల మైసమ్మ ఆలయంలో వార్షికోత్సవాలు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ శివారులో వెలిసిన మంగళ్ల మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ప్రథమ వార్సికోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. యువకులు అమ్మవారికి పంచామృత అభిషేకములు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆరుముళ్ల సుదర్శన్, శంకర్, బండమీది శ్రీరాం గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, రవి, కృష్ణ, తోట మహేష్ పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న యువకులు

భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ

మోటకొండూర్ : మండలంలోని చాడ, కాటేపల్లి గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి అర్జీదారుల నుంచి రెవెన్యూ అధికారులు, ఆర్‌ఐ యాదగిరి శనివారం దరఖాస్తులు స్వీకరించారు. కాటేపల్లి గ్రామంలో 15 ఫౌతీ దరఖాస్తులకు గాను 6, చాడ గ్రామంలో 30దరఖాస్తులకు గాను 15 తీసుకొని అక్కడే విచారణ జరిపి పూర్తి చేశారు. కార్యక్రమంలో చాడ సర్పంచ్ ఎలూరి కవితావెంకటేష్, కాటేపల్లి సర్పంచ్ ఎనుగు లక్ష్మీనాగిరెడ్డి, వీఆర్‌వోలు గుర్రాల బాలకృష్ణ, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గో పరిరక్షణ సమితి నాయకులు

గో పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

రాజాపేట : గో పరిరక్షణ సమితి సదస్సు పోస్టర్‌ను సమితి నాయకులు మండల కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న భువనగిరిలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి గోషామహల్ ఎమ్మెల్యే రాధాసింగ్ హజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో గో పరిరక్షణ సేవా సమితి రాష్ట్ర నాయకులు పబ్బు శ్రీను, వినోద్, నర్సింహులు పాల్గొన్నారు.

బీమలింగం కాల్వకు మరమ్మతులు చేపట్టాలి

ఆత్మకూరు(ఎం) : బీమలింగం కాల్వకు మరమ్మతులు చేపట్టి దిగువ ప్రాంతానికి సాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి కోరారు. మండలంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలం అరూర్, తుర్కపల్లి గ్రామాల మధ్య బీమలింగం కాల్వకు గండి పడటంతో మూసీ నీరు దిగువ ప్రాంతాలైన ఆత్మకూరు, మోత్కూరు మండలాలకు రావట్లేదన్నారు. ఇసుక బస్తాలతో గండికి తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టాలని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 4వేల ఎకరాలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి యు.ముత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుడు బత్తిని యాదగిరి, నాయకులు వెంకటేశం ఉన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

రాజాపేట : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా పురస్కారాన్ని అందుకోవడాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి శనివారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పరిశుభ్రతను కాపాడుతూ పురస్కారాన్ని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌గౌడ్, లక్ష్మణ్, వినోద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

యాదాద్రి రూరల్ : తట్టు, రూబెల్లా వ్యాధులు సోకకుండా పిల్లలందరికీ టీకాలు వేయించాలని ఎంపీటీసీ కె.వినోద్ కోరారు. శనివారం ఆయన పీహెచ్‌సీ వైద్య బృందంచే స్థానిక గౌతమి హైస్కూల్ విద్యార్థులకు టీకాలు వేయించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాజేందర్, హైస్కూల్ కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండ్లపల్లి గౌడ సంఘం కమిటీ ఎన్నిక

యాదాద్రి రూరల్ : కో- ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కొత్తగుండ్లపల్లి గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా బందారం మల్లేశం, ఉపాధ్యక్షులుగా గుండ్లపల్లి ప్రశాంత్, గుండు సాయిలు, డైరెక్టర్లుగా సూదగాని కేశవులు, ఆర్.అంజనేయులు, గుండమళ్ల మల్లేష్, పెలిమెల్లి రవి, అనంతుల మల్లేశం, గడ్డమీది కృష్ణ ఎన్నికయ్యారు.

జర్నలిస్టుపై దాడికి నిరసన

యాదాద్రి రూరల్ : నల్లగొండ జిల్లా 99 టీవీ స్టాఫ్ రిపోర్టర్ వెంకటరెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా గుట్టలో అమరవీరుల స్థూపం వద్ద స్థానిక జర్నలిస్టులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఎరుకల హేమేందర్‌గౌడ్, గౌట్టిపర్తి ఉపేందర్‌గౌడ్, అక్కినపల్లి శ్రవణ్‌కుమార్, పందిరి రమేష్, విజయ్, నరేందర్, శేఖర్, పాండు, పుష్పగిరి నరేష్, గొళికార్ భాను, ఎండీ.యాకూబ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి : సీపీఎం



మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

మోటకొండూర్ : మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, మతతత్వ ఛాందస భావాలను ప్రజలందరూ తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కొల్లూరి పాండు అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత దేశం లౌకిక దేశమని, ఇక్కడ విభిన్న మతాల, వర్గాల ప్రజలు నివసిస్తున్నారని అందరి మనోభావాలను కాపాడే విధంగా నడుచుకోవాలని, మోదీ తన వ్యక్తిగత అజెండాను దేశంపై రుద్దవద్దని పేర్కొన్నారు. దేశంలో పేద బడుగు బలహీన ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జయరాములు, బైరపాక ఇస్తారి, సర్వయ్య, సుదర్శన్, దశరథ, భిక్షపతి, కె.అంజనేయులు పాల్గొన్నారు.

ఆలేరు : బీజేపీ పాలనలో మైనార్టీలు, మధ్యతరగతి, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు విమర్శించారు. ఆలేరులోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి పండించిన ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జూకంటి పౌల్, దూపటి వెంకటేష్, సూదగాని సత్యరాజయ్య, వడ్డెమాను శ్రీనివాస్, కిష్టయ్య పాల్గొన్నారు.

యాదాద్రి రూరల్ : కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శనివారం తహసీల్దార్ రామకృష్ణకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాక ముందు యువకులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇప్పించిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.రాంచందర్, కె.స్వామి, ఎస్.సత్యనారాయణ, అయిలయ్య, రమేష్ పాల్గొన్నారు.

ముగిసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శిక్షణ తరగతులు

ఆలేరు : మండలంలోని సాయిగూడెం గ్రామంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా కళాకారులు శుక్రవారం రాత్రి కళా ప్రదర్శనలతో ర్యాలీ తీశారు. ఆటపాటలతో నిర్వహించిన ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, సాంస్కృతిక సమాఖ్య, పీవైఎల్ జిల్లా డివిజన్, మండల నాయకులు రాచకొండ జనార్దన్, బేజా డి కుమార్, ఇక్కిరి కుమార్, పరమేష్, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, కె.నరేష్, మల్లేష్, లత, భాస్కర్, నర్సింహ, సీత, ఉదయ్ పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

తుర్కపల్లి : గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలకు తీజ్ పండుగ అద్దం పడుతుందని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సూక్యా తండాలో తీజ్ పండుగలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల ఐక్యతకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. వేడుకల్లో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, సర్పంచ్ భూక్యా అనితారాజారాం, మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణ, ఎంపీటీసీలు వై.రాజయ్య, బద్దునాయక్, నాయకులు ధానావత్ భాస్కర్‌నాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

సజీవంగా ఛాయాచిత్రాలు : నరసింహమూర్తి



నవీన్, రమేష్‌ను సన్మానిస్తున్న నరసింహమూర్తి



రాజాపేట : ఫొటోగ్రాఫర్‌ను సన్మానిస్తున్న నాయకులు

యాదాద్రి టౌన్ : ఎన్ని ఏళ్లు గడిచినా ఛాయాచిత్రాలు సజీవంగా ఉంటాయని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్వేల్ రమేష్‌బాబు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లు గోర్ల నవీన్, పందిరి రమేష్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండపైన శ్రీచక్ర బ్లాక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫొటోలు చరిత్రకు నిలువటద్దంలా నిలుస్తాయన్నారు. వంద మాటల్లో చెప్పలేని భావం ఒక్క ఫొటోలో కనిపిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రాగి సహదేవ్, ప్రభాకర్‌రెడ్డి, నవీన్, ప్రభాకర్, ఉపేందర్, విజయ్, భాస్కర్, వేణు, భాను, సుధాకర్, పుష్పగిరి, ఆలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్లను నాయకులు, ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సురేష్, సిద్దులు, శ్రీను, నర్సింహులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్లు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు ఏశాల కృష్ణ శారద, ఎం.చంద్రం, ఆకుల రమేష్, పి.సురేందర్, బి.నర్సింహులు, బి.రమేష్, సిద్దెంకి మహేష్ పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడిగా సుజీవన్‌రావు



సుజీవన్‌రావు

తుర్కపల్లి : పీఆర్టీయూటీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని సంఘం సర్వసభ్య సమావేశంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పి.సుజీవన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పి.మాధవి, మహిళా ఉపాధ్యక్షులిగా ఎన్.పద్మావతి, అసోసియేటివ్ అధ్యక్షులుగా మధు, ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా రమేష్, కార్యదర్శిగా ఆర్.వీరేశం, మహిళా కార్యదర్శిగా హిమబిందును ఎన్నుకున్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డు)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు

భువనగిరి టౌన్ : శని త్రయోదశిని పురస్కరించుకొని భువనగిరి శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ప్రాంగణం లోని శనిదేవతా విగ్రహాలకు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. నూతన శనిదేవతా విగ్రహాలను ప్రతిష్ఠించారు. సాంప్రదాయ రీతిలో హోమం, అభిషేక పూజలు చేశారు. దత్తాత్రేయ పీఠం పీఠాధిపతి శంకరానంద స్వామి పర్యవే క్షణలో పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి ప్రత్యేక తను వివరించారు. శని దేవతకు పూజలు చేస్తే కష్టాలు తీరుతాయన్నారు. మునిసిపల్ కమిషనర్ జి వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, మణికుమార్‌గౌడ్, గౌలికారి కిషన్, సుదగాని ప్రమోద్, పోల శ్రీనివాస్‌గుప్త, బచ్చు నరేంద్రగుప్త, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

బీబీనగర్ : ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌రోడ్డులోని కార్తిక్ ఫొటోస్టూడియో ఎదుట ఏర్పాటు చేసిన జెండాను ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బీమిడి మాధవరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు బాలకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, దశరథ, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్, ముత్యాలు, సతీష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరిలోని ఫొటోగ్రాఫర్లను వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఫొటోగ్రఫీ అనేది ఓ కళ అని పలువురు వ్యాఖ్యానించారు. ఫొటోగ్రాఫర్లు గందమల్ల రాజు, కె.ఫణీందర్, జాకీర్, శివ, జె శ్రీనివాస్, నర్సింహ తదితరులను పలువురు సన్మానించారు.

పర్వతారోహకులకు సన్మానం

భువనగిరి టౌన్ : కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన భువనగిరి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అరుణ్‌నాయక్, శ్రీకుమార్‌నాయక్‌ను పట్టణంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ మాట్లాడుతూ కిలిమంజారోను అధిరోహించి భువనగిరికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏవి కిరణ్‌కుమార్, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్కల చిరంజీవి యాదవ్, కరుణ్ పాల్గొన్నారు.

విలీన ప్రక్రియను విరమించుకోవాలి

భువనగిరి రూరల్ : వ్యవసాయ శాఖలో వీఆర్‌వో, వీఆర్ఏలను విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం విరమించుకోవాలని వీఆర్‌వోల సంఘం రాష్ట్ర నాయకుడు పీవీ.హరికిషన్‌రావు అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన వీఆర్‌వో, వీఆర్ఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు శాఖల విలీనం జరిగితే పరిపాలన స్తంభించిపోతుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. సమావేశంలో వీఆర్‌వోల సంఘం మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కె.బాలమణి, ఎ.మాధవరెడ్డి, కె.రాజు పాల్గొన్నారు.

4వ రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె

భువనగిరి కలెక్టరేట్ : తమ సమస్యలు పరిష్కరించాలని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారానికి 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సంతోష్‌కుమార్, స్వప్న మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సమ్మెలో ఉద్యోగులు సురేష్, భాగ్యలక్ష్మి, మౌనిక, మానస పాల్గొన్నారు.

ముంపు గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్

భువనగిరి రూరల్ : బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురవుతున్న మండలంలోని బీఎన్‌తిమ్మాపురం గ్రామాన్ని తహసీల్దార్ కె.వెంకట్‌రెడ్డి శనివారం సందర్శించారు. ప్రాజెక్టు రీడిజైన్ చేసి 11.39టీఎంసీల సామర్థ్యానికి పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ నెల 22న మండలంలోని రాయిగిరిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో భూ నిర్వాసితులతో ప్రజాభిప్రాయ సేకరణ జరిపేందుకు కలెక్టర్ ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. దానిలో భాగంగా తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామ నమూనాను, భూముల వివరాలు పరిశీలించారు. కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న రైతుల వివరాలు రికార్డుల్లో పొందుపరిచి పరిహారం అందించే విధంగా చూడాలని పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి అధికారులను కోరారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మించాలని కొంతమంది నిర్వాసితులు అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు పివి.హరికిషన్‌రావు, జహంగీర్, విజయ్‌కుమార్, సత్తయ్య పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలి

బీబీనగర్ : ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలను నిరసిస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డీటీ కృష్ణకు వినతిపత్రం అందించారు.

గణేష్ ఉత్సవాలను భక్తిభావంతో నిర్వహించుకోవాలి

● మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ లావణ్య

భువనగిరి టౌన్ : గణేష్ నవరాత్రోత్సవాలను సాంప్రదాయ రీతిలో భక్తిభావంతో జరుపుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో నిర్వహించే నవరాత్రోత్సవాలకు మునిసిపాలిటీతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని సూచించారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి మాట్లాడుతూ ఈ నెల 25న ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రోత్సవాలు వచ్చే నెల 3న నిమజ్జనంతో ముగుస్తాయని తెలిపారు. పట్టణంలో సుమారు 150కి పైగా విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. 27న అధికారులు, నవరాత్రోత్సవాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హిందూ దేవాలయాల పునరుద్ధరణ కమిటీ ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశభక్తిని చాటే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని, ప్రతీ మండపంలో ఏదేని ఒక రోజు విధిగా గోపూజ చేయాలన్నారు. సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్లు పెంట నర్సింహ, బర్రె జహంగీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఉత్సవ సమితి ప్రతినిధులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, పట్నం కపిల్, రత్నపురం శ్రీశైలం, కొల్లోజు సతీష్, పాశం నవీన్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోల శ్రీనివాస్‌గుప్త, తోట భానుప్రసాద్, బచ్చు శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దంపతుల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వేద పండితుల నుంచి ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు వెలసిన చోటే ఆధ్యాత్మిక చింతన ప్రజల్లో పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దంపతులు గోలి ప్రణీత, జడ్పీటీసీ సందిగారి



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల దంపతులు

బస్వయ్య, వైస్ ఎంపీపీ కొంతం లింగయ్యగౌడ్, సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, నాయకులు జైపాల్‌రెడ్డి, అశోక్, బెజ్జం శ్రీనివాస్, సతీష్‌గౌడ్, బాలరాజుగౌడ్, అంజయ్యగౌడ్, ఆలయ నిర్వాహకులు కాటెపల్లి అంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద రైతులను ఆదుకుంటాం

భువనగిరి రూరల్ : నిరుపేద రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన రైతు బాల్దె అయిలయ్య(55), వీరవెల్లి గ్రామానికి చెందిన తీగల నర్సయ్య(50) శనివారం ఆకస్మికంగా మృతిచెందగా వారి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు రూ. 30వేల చొప్పున ఆర్థిక సాయమందించారు. బాధిత కుటుంబాలకు సొసైటీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ ఆర్.భిక్షపతి, బ్యాంక్ సీఈవో డి.నర్సింహగౌడ్, డైరెక్టర్లు పార్వతమ్మ, రాములు, నీలమ్మ, ఎల్లయ్య ఉన్నారు.

ఉత్తమ సేవకులను సమాజం మరువదు : కమలాకర్



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : క్రమశిక్షణ, సేవాదృక్పథంతో ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులను సమాజం మరువదని మునిసిపల్ మాజీ చైర్మన్ కొలుపుల కమలాకర్ అన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ కె.వెంకట్‌రెడ్డి, డీటీ పి.సిద్ధార్థకుమార్‌ను శనివారం ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు దేలా పారదర్శకంగా పని చేస్తున్న అధికారులను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో రాష్ట్ర సహఅధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, వీఆర్వోల సంఘం నాయకులు హరికిషన్‌రావు, ఉపేందర్, గోపాల్, భాస్కర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవించాలి

భువనగిరి టౌన్ : సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తే విలువలతో కూడిన జీవనం విధానం అలవడుతుందని వీహెచ్‌పీ మహిళా విభాగం రాష్ట్ర ప్రముఖ్ పావని అన్నారు. వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యానగర్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రత పూజల్లో పాల్గొని మాట్లాడారు. కుటుంబ గౌరవ ప్రతిష్ఠలు కాపాడటంలో మహిళలది కీలక పాత్ర అన్నారు. ప్రతీ మహిళ దేశం, సమాజం కోసం ఆలోచన చేయాలని అన్నారు. లలిత సహస్రనామాలను పఠించారు. ఈ సందర్భంగా మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా ప్రముఖ్ పీఎస్ మీరాబాయి, పట్టణ అధ్యక్షుడు పసుపునూరి మనోహర్, జిల్లా సలహాదారు గంగం యాదగిరిరెడ్డి, జిల్లా సంపటన కార్యదర్శి రమణారెడ్డి, పోశెట్టి, భవాని, జి.విజయలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.



వరలక్ష్మీ వ్రత పూజలు చేస్తున్న మహిళలు

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 21-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట48, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్50, క్యాబేజీ15, బీన్సు32, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ14, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద



జీఎస్టీ.. అస్తవ్యస్తం

● బిల్లులు లేకుండానే అమ్మకాలు
● వ్యాపారులపై కొరవడిన నియంత్రణ
● జీరో సరుకులపై తనిఖీలు కరువు
● రిటర్న్‌ల దాఖలుకు తెరుచుకోని పోర్టల్
● అధికారులకే అవగాహన లేమి

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒకే పన్ను విధానం, వస్తు సేవల పన్ను విధానం కింద జిల్లాలో 1800 మంది ట్రేడర్లు నమోదు చేసుకున్నారు. గతంలో వ్యాట్ విధానంలో జిల్లాలో 1400 వ్యాపార సంస్థలు నమోదై ఉండగా.. జీఎస్టీ వచ్చాక 400 ఎక్కువగా నమోదయ్యాయి. సంవత్సరానికి రూ.20లక్షల కంటే ఎక్కువ వ్యాపార లావాదేవీలను నిర్వహించే ప్రతీ వ్యాపారి విధిగా జీఎస్టీ లైసెన్స్ పొందాలి. ఈవిధంగా లైసెన్స్ పొందిన వ్యాపారి తదుపరి మాసంలో 20వ తేదీలోపు పన్నుల చెల్లింపుల రిటర్న్స్‌ను జీఎస్టీ పోర్టల్‌లో అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే జీఎస్టీ అమలులోకొచ్చి దాదాపు 50రోజులు కా వస్తున్నా.. వ్యాపారస్తులకు దీనిపై సరైన అవగాహన లేదు. వ్యాపారులకు గల అనుమానాలు నివృత్తి చేయడానికి అధికారుల్లో సైతం స్పష్టత కొరవడింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నామమాత్రంగా అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికీ.. వ్యాపారులు లేవనెత్తిన అనుమానాలు తీరట్లేదు. ఉన్న త స్థాయి నుంచి ఇంకా స్పష్టమైన ఆదేశాలు అందాల్సి ఉందని అధికారులు దాటవేయడం తప్ప సమాధానాలు చెప్పట్లేదు.

బిల్లులు లేకుండానే అమ్మకాలు..

స్వాతంత్ర్యానంతరం అతిపెద్ద సంస్కరణ జీఎస్టీ బిల్లు అని పాలకులు అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ పన్నుల స్థానంలో జీఎస్టీ స్లాబ్‌ల ప్రకారం ఒకే పన్నుల విధానం అమలు చేయడానికి బిల్లును ఆమోదించి జూలై1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు వ్యాపారి నుంచి కొనుగోలుదారుడు బిల్లు తీసుకోవాలి. బిల్లులు జారీ చేయని వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి చట్టం వీలు కల్పించింది. అయితే ఈ చట్టం అమలులోకి వచ్చి 50రోజులు కావస్తున్నా.. జిల్లాలో జీఎస్టీ నమోదు చేసుకున్న వ్యాపారులు సైతం బిల్లులు జారీ చేయడం లేదు. హోటల్స్, రెస్టారెంట్లు, ఎరువులు, సిమెంటు, స్టీల్, శానిటరీ, కిరాణం, జనరల్ స్టోర్స్‌కు సంబంధించిన ప్రతీ దుకాణాదారు బిల్లులు జారీ చేయాల్సి ఉంటుంది. కానీ ఆచరణలో అమలవట్లేదు. దీంతో వస్తువుల నాణ్యత.. ధరల్లో సైతం వ్యత్యాసం ఏర్పడి వినియోగదారులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి.


కొరవడిన నియంత్రణ

ప్రతి వస్తువు క్రయ విక్రయం, ప్రతి సేవ జీఎస్టీ పరిధిలోకి వచ్చి.. పారదర్శకత పన్నుల విధానం అమలులోకి వస్తుందని హడావుడి చేసిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం విఫలమైంది. జీఎస్టీ అమలు తర్వాత దుకాణాలపై నియంత్రణ పూర్తిగా కొరవడింది. దుకాణాల్లో వస్తువులు, బిల్లులు తనిఖీ చేసే నాధుడు లేకుండా పోయాడు. వస్తువుల రవాణలో వాహనాల తనిఖీలు సైతం జరగడం లేదు. దీంతో జీరో వ్యాపారం గతంలో కంటే జోరందుకున్నట్టుగా తెలుస్తోంది. వ్యాపారులు వస్తువులకు అండర్ బిల్లులు, బిల్లులు లేకుండా స్థానిక తయారీ వస్తువులను దుకాణాల్లో విక్రయిస్తున్నారు. జీఎస్టీ అమలుతో దేశమంతా ఒకే పన్నుల విధానం అమలులోకి వస్తుందని భావించగా.. ప్రస్తుతం జిల్లాలో ఒకే వస్తువులు దుకాణం.. దుకాణానికి మధ్యనే ధరల వ్యత్యాసం నెలకొంటుంది. ఇదేమిటని వినియోగదారులు వ్యాపారస్తులను నిలదీస్తే జీఎస్టీ పన్నులు చెల్లిస్తే ఒక ధర, చెల్లించని వాటికి మరో ధర అంటూ సమాధానం చెబుతున్నారు. అదేవిధంగా దుకాణాల్లోకి సరుకుల రవాణా, వాటికి బిల్లులపై సైతం అధికారుల నియంత్రణ కొరవడింది. కొత్త విధానంలో దుకాణాలను తనిఖీ చేయవద్దని ఉన్నతాధికారుల నుంచి తమకు ఆదేశాలు ఉన్నాయని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అంటున్నారు. ఇక రహదారులపై వాహనాల తనిఖీలు సైతం చేపట్టడం లేదు. తనిఖీలు చేయడానికి గతంలో ఏసీటీవో, డీసీటీవో తో పాటు టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అధికారం ఉండేది. కొత్త విధానంలో రాష్ట్రస్థాయిలో వాహనాల తనిఖీలకు స్టేట్ మొబైల్ చెకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అయితే గత 50 రోజులుగా ఈ మొబైల్ టీమ్ జిల్లాలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవని అధికారులే అంటున్నారు. అదే విధంగా జీఎస్టీ పన్నులు, రిటర్నుల దాఖలుపై స్థానిక అధికారులకు స్పష్టత లేకపోవడమే గాక అసలు వాస్తవ పరిస్థితులు ఏమిటి.. ఎవరు ఎంత అమ్మకాలు సాగిస్తున్నారు.. ఎంత పన్నులు చెల్లిస్తున్నారో అవగతం కాని పరిస్థితి. జీఎస్టీ అమలులోకి రాని జూన్ మాసంలో జిల్లాలో వాణిజ్య పన్నుల రూపేణ దాదాపు రూ.3 కోట్ల రెవెన్యూ వసూలైంది. అయితే జీఎస్టీ అమలులోకి వచ్చిన జూలైలో అది రూ.2కోట్లు దాటడం కూడా కష్టమేనని భావిస్తున్నారు.

పనిచేయని జీఎస్టీ పోర్టల్..

జీఎస్టీ పన్నుల విధానంలో ఆ నెలలో జరిపిన వ్యాపార లావాదేవీలపై పన్నుల రిటర్న్స్‌ను మరుసటి నెల 20వ తేదీలోపు దాఖలు చేయాలి. అయితే ఈ పోర్టల్ అసలు తెరుచుకోక రిటర్నులను అప్‌లోడ్ చేయడానికి వ్యాపారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఆదరాబాదరగా ప్రభుత్వం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయకపోవడంతో జీఎస్టీ అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొంటున్నారు. ఈ నెల 20వ తేదీ గడువు ముగుస్తుండగా.. పోర్టల్‌లో అప్‌లోడ్ కాకపోతే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా వ్యాపారస్తులు చెల్లించిన పన్నుల ఇన్‌పుట్ వివరాలు సైతం నమోదు కాకపోవడంతో తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

మినీ లోకం



విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

సంస్థాన్‌నారాయణపురం : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్‌లో గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేల్ గ్రామంలోని గురుకుల పాఠశాల అభివృద్ధిలో భాగంగా నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణ సముదాయాలను ఆదివారం ఉప ముఖ్యమ oత్రి కడియం శ్రీహరి, జగదీష్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ కత్తుల లక్ష్మయ్య, నలపరాజు నర్సింహా, నలపరాజు రమేష్, దొంతుల దేవేందర్, వీరమళ్ల జంగయ్య ఉన్నారు.

నేడు యాదాద్రికి ఎమ్మెల్సీ పాతూరి

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రాన్ని ఆదివారం ఎమెల్సీ, ప్రభుత్వ ఛీప్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి సందర్శించనున్నారు. ఆయన క్షేత్రాన్ని సందర్శించి బాలాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు.

సెప్టెంబర్ 4న చలో కలెక్టరేట్

భువనగిరి టౌన్ : మైనార్టీలకు రిజర్వేషన్లు వర్తింపజేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 4న రాష్ట్రవ్యాప్తంగా చలో కలెక్టరేట్ చేపట్టనున్నట్లు మైనార్టీ సబ్‌ప్లాన్ రిజర్వేషన్ యాక్షన్ కమిటీ (ఎంఎస్ఆర్ఏసి) రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఇక్బాల్ తెలిపారు. పట్టణంలో శనివారం నిర్వహించిన మైనారిటీల సమావేశంలో వారు మాట్లాడారు.

తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా రేపు

భువనగిరి టౌన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే డిమాండ్‌తో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేయనున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు తెలిపారు. భువనగిరిలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మారెడ్డి

ఫార్మసీ విద్యార్థులకు అవగాహన సదస్సు

యాదాద్రి రూరల్ : మండలంలోని వంగపల్లి శ్రీవివేకానంద ఫార్మసీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఫార్మసీ విద్యార్థులకు అమెరికా టీడీఎఫ్ బృందంచే ఫార్మసీ అనంతరం పొందే కోర్సులపై టీడీఎఫ్, ఆటో సభ్యులు, కళాశాల డైరెక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీఎఫ్ ఫోరం అధ్యక్షుడు ఏనుగు లక్ష్మారెడ్డి ఫార్మసీ పూర్తయిన విద్యార్థులు పై చదువుల కోసం నైపుణ్యాన్ని పెంపొందించుకునే విధానంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువుల కోసం కేటాయిస్తున్న నిధులను వినియోగించుకొని ఉన్నత చదువులు చదవాలని కోరారు. స్థానిక కళాశాల విద్యార్థులతో పాటు వరంగల్ జిల్లా నేతాజీ కళాశాలకు చెందిన విద్యార్థులు మొత్తం 150మంది సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీఎఫ్ సభ్యుడు జి.నరేందర్‌రెడ్డి, ఆస్ట్రేలియా సిడ్నీ ప్రతినిధులు కె.వెంకట్‌రెడ్డి, ఉపేందర్, కళాశాల డైరెక్టర్ ఉదయకుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గిరి, ఏవో వేణుగోపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

2019లో బీజేపీదే అధికారం : లక్ష్మణ్


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్

యాదాద్రి రూరల్ : 2019 సంవత్సరంలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికార పీఠం కైవసం చేసుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ జోస్యం చెప్పారు. పట్టణంలోని యాదగిరి గార్డెన్‌లో శనివారం నిర్వహించిన పా ర్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగించిందని, దళితులకు కేటాయించిన నిధులను దారి మళ్లించి వారికి తీరని అన్యాయం చేశారన్నా రు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ దళితులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని పేర్కొనడం, కేటీఆర్ పోలీసుల నిర్వాకం తప్పేనని కేవలం ఎస్ఐని మాత్రమే సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం చూస్తే వారికి దళితులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ అధికారంలో రాక ముందు తెలంగాణ తొలి సీఎంని దళితుడిని నియమిస్తానని చెప్పిన మాటను నీటి మూటలు చేశారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడకు పోయాయని ప్రశ్నించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళితులకు ప్రత్యేక పథకాలు చేపట్టి వారి అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఎస్సీల హక్కులను, నిధులను కాపాడుకోవడానికి రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపట్టాలని సమావేశంలో తీర్మానించినట్లు ఎమ్మెల్సీ రాంచందర్ తెలిపారు. సమావేశంలో బీజేపీ సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు, చింతా సాంబమూర్తి, దొంతిరి శ్రీధర్‌రెడ్డి, జిల్లా శ్యాంప్రసాద్‌రావు, మహిళా నాయకురాళ్లు బంగారు శృతి, పుష్పలత, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రావుల సత్తయ్య, పురాం పరమేశ్వర్, జిల్లా నాయకులు రాఘవుల నరేందర్, రచ్చ శ్రీనివాస్, లెంకలపెల్లి శ్రీనివాస్, భువనగిరి శ్యామ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

శాంతియుతంగా పండుగలు నిర్వహించాలి : కలెక్టర్

ఆంధ్రజ్యోతి- యాదాద్రి : ఆధ్యాత్మికభావన.. శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుని జిల్లా మత సామరస్యతకు ప్రతీక అని చాటాలని కలెక్టర్ అనితారామచంద్రన్ కోరారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శనివారం శాంతి సంఘం సమావేశం నిర్వహించి వినాయక చవితి, నిమజ్జన శోభాయాత్ర, బక్రీద్ పర్వదినం ఏర్పాట్లపై చర్చించారు. వినాయక మండపాల వద్ద, నిమజ్జన యాత్రలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. శోభాయాత్రలో యువత పెడదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న చిన్న పొరపాట్లకు సైతం అవకాశం ఇవ్వవద్దని సూచించారు. ట్రాన్స్‌కోకు రూ.500 చెల్లించి మండపాలకు అధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని కోరారు. దీంతో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చన్నారు. ఆర్‌అండ్‌బీ, ఐబీ, ఆర్‌టీఏ అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. శోభాయాత్ర రోజున నిమజ్జన ప్రదేశాల్లో తాగునీరు, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల వద్ద బ్లూకర్టన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భువనగిరి డీసీపీ పాలకుర్తి యాదగిరి మాట్లాడుతూ వినాయక మండపాలు, శోభాయాత్రలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతామన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డీఎన్ చారి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో శోభాయాత్ర జరుపుకుంటామని తెలిపారు. సమావేశంలో జేసీ రవినాయక్, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్, ఏసీపీ మోహన్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేప.. చేప.. ఎందుకెండావ్!



వెలవెలబోతున్న చెరువులు, కుంటలు

జిల్లాలో సమృద్ధిగా కురవని వర్షాలు

రెండో విడత చేప పిల్లలు వదిలేందుకు ఆటంకాలు

మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధిపై నీలినీడలు

పథకం అమలుకు అడుగడుగునా ఇబ్బందులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

చేపల వేటే జీవనోపాధిగా ఉన్న మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నూరు శాతం రాయితీతో చెరువుల్లో చేప పిల్లలు వదిలేందుకు పథకం రూపొందించగా, నీరు లేక నిరుపయోగంగా మారుతోంది. తొలి దశలో గత ఏడాది చేప పిల్లలు వదిలినప్పటికీ చెరువుల్లో నీరు సమృద్ధిగా లేకఅవి ఎదగలేదు. ఈ ఏడాది 5 కోట్ల చేప పిల్లలు చెరువుల్లో సాకేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం చెరువుల్లో నీరు లేక పరిస్థితి తారుమారైంది. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో పెద్దగా చెరువులు, కుంటలు నిండలేదు. ఉమ్మడి జిల్లాలో 4500 చెరువులు, కుంటలు ఉండగా, అందులో 64 చెరువుల్లోకి మాత్రం నీరొచ్చింది. నల్లగొండ జిల్లాలో 25 చెరువుల్లో మాత్రమే నీరుంది. వాటిలో కూడా నీరు తగ్గుముఖం పడుతోంది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి 164 చెరువుల్లో 2కోట్ల 95లక్షల 23వేల చేప పిల్లలు వదిలినట్లు అధికారులు రికార్డుల్లో పేర్కొన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 4కోట్ల 94లక్షల చేప పిల్లలు వదలాలనని ప్రతిపాదనలు పంపగా ఆమోదం లభించింది. కాగా, చెరువుల్లోకి నీరు రాకపోవడం సమస్యగా మారింది.



మత్స్యకారుల అభివృద్ధి కోసం...

మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా నూరు శాతం రాయితీతో చేప పిల్లలు చెరువుల్లో వదిలి వాటి బాధ్యతను సంఘాలకు అప్పజెప్పింది. కాగా, ఆనుంచి కూడా ఈ పథకంపై అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. చెరువుల్లో లక్ష్యానికి అనుగుణంగా పిల్లలు వదులుతున్నారా లేదా అనేది తెలియని పరిస్థితి. వాటిని లెక్కించే పరిస్థితి లేకపోవడంతో సంబంధిత శాఖ సైతం కాకి లెక్కలకే పరిమితమైందన్న విమర్శలు ఉన్నాయి. ఇక నీరున్న చెరువులను గుర్తించి చేప పిల్లలు పంపిణీ చేయాలని భావించినప్పటికీ ఆగస్టు నెల మూడో వారంలో కూడా చెరువుల్లోకి నీరు రాలేదు. సెప్టెంబర్‌లో ఏ మేరకు వర్షాలు కురుస్తాయనేది కూడా సందేహంగా ఉంది. గతేడాది నీరు తక్కువగా ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలినప్పటికీ ఆశించిన స్థాయిలో అవి ఎదగలేదు. కొన్ని ప్రాంతాల్లో నీరు లేక వదిలిన చేపలు ఎండిపోయాయి. దీంతో ప్రభుత్వ ధనం వృథా అయింది. గత లోపాలను సరిదిద్దుకొని ఈసారి చేప పిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించినప్పటికీ వరుణుడు కరుణించకపోవడంతో మత్స్యకారుల కుటుంబాలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తొలి దశలో 80 నుంచి 100 మి.మీ. పరిణామున్న చేప పిల్లలను పంపిణీ చేయగా, ఈసారి 35 నుంచి 50 మి.మీ. సైజున్న చేప పిల్లలను వదలనున్నారు. గతంలో ఆలస్యం కావడంతో చేప పిల్లల పరిణామం చెరువులో వేసే సమాయానికి ఎదిగింది. ఈసారి ముందే వదిలేందుకు నిర్ణయించినప్పటికీ మరోసారి అదే పరిస్థితి తలెత్తే అవకాశాలున్నాయి. ఈసారి నాలుగు రకాల చేప పిల్లలను చెరువుల్లో సాకాలని నిర్ణయించారు. బొచ్చ, రవ్వ, బంగారు తీగ, మ్రిగాల చేపలు చెరువుల్లో వదలనున్నారు.

గణనీయంగా పడిపోనున్న మత్స్య సంపద

ఈసారి చెరువుల్లో నీరు లేకపోవడంతో 4.94 కోట్ల చేప పిల్లలను సాకే పరిస్థితి కానరావడం లేదు. దీంతో చేపల ఉత్పత్తి పడిపోయే అవకాశాలు ఉన్నాయి. మత్స్యకారుల అభివృద్ధి కోసం పథకం అమలవుతున్నప్పటికీ తగ్గిన నీటి వనరులు మత్స్య సంపదపై ప్రభావం చూపుతున్నాయి. గత ఏడాది అక్టోబర్, నవంబర్‌లో నీటి మట్టాలు తగ్గిన చెరువుల్లో వేసిన చేప పిల్లలు 300 నుంచి 500 గ్రాములే ఎదిగాయి. దీంతో మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయారు. సాధారణంగా చేప పిల్లలు ఐదారు నెలల్లోనే కిలో మేరకు పెరుగుతాయి. పరిస్థితి అందుకు భిన్నంగా మారడంతో నష్టాలు వచ్చాయి. జిల్లాలో మత్స్య సంపద పడిపోవడంతో వ్యాపారులు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి చేపలను దిగుమతి చేసుకొని మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

కార్యాచరణపై మల్లగుల్లాలు...

అటు ప్రభుత్వం, ఇటు మత్స్యశాఖాధికారులకు ప్రస్తుత పరిస్థితులు పాలుపోవడం లేదు. ఘనమైన లక్ష్యమున్న ఈ పథకాన్ని అమలు చేద్దామన్నా చెరువుల్లో నీరు లేని పరిస్థితి. దీంతో కార్యాచరణను ఏ విధంగా మార్పు చేయాలన్న దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అరకొరగా కురుస్తున్న వర్షాలతో ఉపయోగం లేకుండాపోతోంది. ఎటు చూసినా చెరువులు బీడు బారి కనిపిస్తున్నాయి. గత ఏడాది ఆర్థికంగా దెబ్బతిన్న మత్స్యకారులు ఈ సారైనా గట్టెక్కుదామనుకున్నా వరుణుడు కరుణించకపోవడంతో చేపల పెంపకంపై ఆశలు వదులుకుంటున్నారు. మత్స్య సంపద తరిగిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం వస్తే రవాణా భారం పడి చేపలు ధరలు సైతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇది చేపల ప్రియులకు ఆర్థిక భారంగా మారనుంది.



అంతటా ముసురు

● **కళకళలాడుతున్న పత్తి, కంది, పెసర పంటలు**

(నల్లగొండ)

ఉమ్మడి నల్లగొండ జిల్లా అంతటా రెండు రోజులుగా ముసురుతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన చిరు జల్లులు శనివారం విస్తరించాయి. ప్రస్తుత వర్షాలు మెట్ట పంటలకు మేలు చేస్తున్నప్పటికీ చెరువులు, కుంటలు నిండేలా లేవు. దీంతో రైతుల్లో ఓ వైపు ఆనందం వ్యక్తం చేస్తుండగా, మరో వైపు చెరువులు నిండక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్న బాధ వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో విస్తారంగా వర్షాలు కురవగా, జూలైలో మాత్రం వెనకపట్టు పట్టాయి. ఈ నెలలో చెప్పుకోదగ్గ వర్షాలు లేనప్పటికీ అడపాదడపా కురుస్తున్న జల్లులు పత్తి, కంది, పెసర పంటలకు మేలు చేకూర్చాయి. దీంతో పత్తి దిగుబడులు బాగానే వచ్చే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో 5లక్షల హెక్టార్ల మేర పత్తి సాగైంది. ప్రస్తుతానికి పంట ఆశాజనకంగా ఉండగా తెల్లబంగారం సిరులు కురిపిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శనివారం నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. కాగా, సాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీరు రాకపోవడంతో ఆయకట్టు రైతులు నిరాశలో ఉన్నారు. ఆయకట్టులో ఇప్పటి వరకు బోరుబావుల కింద 10 నుంచి 12వేల హెక్టార్లలో నాట్లు పడినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తంగా 30వేల హెక్టార్లకు సుమారు 18 నుంచి 20వేల హెక్టార్ల ఆయకట్టు భూములు పడావుగా ఉన్నాయి.

బ్యాండ్..!

అడ్డగోలు ధరలకు ఎన్‌జే స్టాంపుల విక్రయాలు

ఇష్టారాజ్యంగా స్టాంప్‌వెండర్ల దోపిడీ

పర్యవేక్షణ లోపంతో పలుచోట్ల మోసాలు

పాత బాండ్లకు అడిగినంత ఇవ్వాల్సిందే...

స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో పరిస్థితి ఇదీ...

(నల్లగొండ)

ప్రైవేటు స్టాంప్ వెండర్ల ఇష్టారాజ్యమైంది. నాన్ జ్యుడీషియల్(బాండ్లు) స్టాంపులను ఇష్టారాజ్యంగా అధిక ధరకు విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు అడిందే ఆటగా మారింది. ఆస్తుల క్రయ, విక్రయదారులు, అగ్రిమెంట్‌దారులతోపాటు అఫిడవిట్, స్కాలర్‌షిప్ డిక్లరేషన్, దస్తావేజులకు ఉపయోగం కోసం వాడే బాండ్ల కోసం స్టాంప్ వెండర్ల వద్దకు వెళ్తే చమురు వదిలించుకోవాల్సి వస్తోంది. ఎవరికిపడితే వారికి స్టాంప్‌వెండర్ల లైసెన్స్‌లు ఇస్తుండటం, వారు ఎంత రేట్లకు విక్రయిస్తున్నారనేది అధికారుల వద్ద రికార్డు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. నిబంధనల మేరకు కమీషన్ ప్రకారం నాన్ జ్యుడీషియల్ స్టాంపులు విక్రయించాల్సిన లైసెన్స్‌దారుడు అవసరాన్ని బట్టి దోచేస్తున్నారు. గతంలో రూ.10 బాండ్లు ఉండగా ప్రస్తుతం వాటి సరఫరా నిలిచిపోయింది. అసలు ఎందుకు సరఫరా కావడం లేదనే సమాచారం కూడా అధికారుల వద్ద లేదు. ప్రస్తుతం 20, 50, 100 రూపాయల బాండ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.



లైసెన్స్ ఓ చోట... విక్రయం మరోచోట

వాస్తవానికైతే లైసెన్స్ ఏ ప్రాంతంలో పొందారో ఆ ప్రాంతంలోనే బాండ్లు విక్రయించాలి. కానీ, అందుకు విరుద్ధంగా బాండ్ల విక్రయాలు సాగుతున్నాయి. దీంతో పలు అవకతవకలు చోటు చేసుకునే అవకాశముంది. ఇచ్చిన అడ్రసులోనే బాండ్లు విక్రయించి కమీషన్లు పొందాల్సిన వెండర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రాంతంలో ఏదో ఒక షాపులో పెట్టి విక్రయాలు సాగిస్తున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఉంది. కమీషన్ తీసుకుంటున్న స్టాంప్ వెండర్లు 20, 50, 100 రూపాయల బాండ్లపై అదనంగా రూ.5 నుంచి రూ.10 తీసుకుంటే పెద్దగా సమస్య ఉండదు. కానీ 50 రూపాయల బాండ్‌ను రూ.70 నుంచి రూ.80 వరకు, 100 రూపాయల బాండ్‌కు రూ.130 నుంచి రూ.170 వరకు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. గతంలో సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఇలా వసూలు చేయగా, ప్రస్తుతం ఉమ్మడి జిల్లా మొత్తం ఇదే పరిస్థితి ఉంది.

రికార్డుల పరిశీలన జాడేదీ...


స్టాంప్ వెండర్లు ప్రతి సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి వారు విక్రయించిన బాండ్ల సంఖ్య, స్టాక్ వివరాలు తెలియజేసి సబ్ రిజిస్ట్రార్ల సంతకాలు తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రతి ఏటా డిసెంబర్ 31న పూర్తి వివరాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇచ్చి కొత్త రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ, దానికి విరుద్ధంగా రికార్డుల పరిశీలన లేకుండా పోతోంది. స్టాంప్ వెండర్లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా మారింది. ఇక సంవత్సరం క్రితం బాండ్లు ఎవరికైనా అవసరం ఉంటే స్టాంప్ వెండర్ అడిగిన రేటు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ప్రతి ఏటా మిగిలిన బాండ్లను స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు వెండర్లు అప్పగించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే గాక కొనుగోలుదారులపై భారం పడుతోంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 669 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 850 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 850 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.65 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.55 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.



చెట్ల పెంపకానికి మార్కులు

- పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల భాగస్వామ్యం
- 12 మందితో ట్రీ బ్రిగేడియర్స్ కమిటీ
- భాగస్వామ్య విద్యార్థులకు 20 మార్కులు
- ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు 5,18,184 మంది విద్యార్థులు
- 4,91,935 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం

(కోదాడ)

కాలుష్య నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తోంది. అందులో భాగంగా హరితహారంలో మొక్కలు నాటుతూ పర్యావరణ సమతుల్యతకు పాటుపడుతోంది. భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ పాఠశాలలలోని ఆవరణలో మొక్కలు నాటేందుకు కమిటీలను ఏర్పాటు చేసి, వారి కృషితో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. అంతేకాక విద్యార్థులను ప్రోత్సహించేందుకు వార్షిక మార్కులతో పని లేకుండా అదనంగా 20 మార్కులను ఇచ్చేందుకు రూపకల్పన చేసింది. అందుకు విద్యార్థుల భాగస్వామ్యంతో ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించింది. కాగా 12 మంది విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్, ఇద్దరు తల్లిదండ్రులను కమిటీలో భాగస్వాములుగా నిర్ణయించింది. చెట్లను నాటడం, నీరు పోయడం, సంరక్షణ చేపట్టడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. అందుకు సత్యదూత సహాయం తీసుకొని మొక్కల సంరక్షణ చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఇప్పటికే ఉపాధ్యాయులకు సూచించింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న 4,234 పాఠశాలలో 4,91,935 మొక్కలను విద్యార్థులతో నాటాలని సూచించడంతో పాటు కొన్ని మొక్కలను మూడో విడత హరితహారంలో విద్యార్థుల భాగస్వామ్యంతో నాటించడం జరిగింది. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ మొక్కల పెంపకానికి, సంరక్షణకు ప్రోత్సాహకాలు ఇస్తూ కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమంటున్నారు విద్యానిపుణులు. ఫలితంగా పాఠశాలలో విద్యార్థులతో నాటే మొక్కలు పర్యావరణకు తోడ్పడటమే కాక, పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతాయని వారు అంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో 4,91,935 మొక్కలు నాటే కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత హరితహారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మొక్కలను పాఠశాలలో నాటేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని 4,234 పాఠశాలలో 4,91,935 మొక్కలను నాటాలని ప్రధానోపాధ్యాయులకు, ఎంఈవో, డీఈవోలకు సూచించింది. అందుకు ప్రతి పాఠశాలలో ఒక గ్రీన్ కోర్ స్టూడెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించింది. దీంతో కోర్ కమిటీ పాఠశాల విస్తీర్ణం, ఖాళీ ఆవరణ స్థలాన్ని బట్టి ఆయా పాఠశాలల్లో మొక్కలు నాటనున్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలో మొక్కలు నాటగా, మరికొన్ని పాఠశాలలో నాటుతున్నారు. పాఠశాలలో 50లోపు మొక్కలు నాటేందుకు వీలుంటే విద్యార్థులే గుంతలు తీసి మొక్కలు నాటాల్సి ఉంటుంది. 50కి మించి ఉంటే ఉపాధిహామీ కూలీల సహాయం తీసుకోవాల్సి ఉంటుంది.

ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీ లక్ష్యం

ప్రతి పాఠశాలలో 12మంది విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్, ఇద్దరు తల్లిదండ్రులను ట్రీ బ్రిగేడియర్స్ (చెట్ల సంరక్షణ దళ) కమిటీగా ఏర్పడతారు. వారు మొక్కలు నాటడం, నీరు పోయడం, వాటిని సంరక్షించడం బాధ్యత. అందుకు పాఠశాలలో నియమించిన సత్యదూత సహాయం తీసుకొని మొక్కల ఎదుగుదలకు కృషి చేయాల్సి ఉంటుంది.

కమిటీ విద్యార్థులకు ప్రోత్సాహక మార్కులు

పర్యావరణ సమతుల్యతే ప్రధాన లక్ష్యంగా భావించిన ప్రభుత్వం విద్యార్థులతో అది సాధ్యం అవుతుందని ఆలోచించి మొక్కలు పెంచే విద్యార్థులకు పోత్సాహక మార్కులు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా హరితహారంలో పాల్గొని మొక్కలు పెంచే విద్యార్థులకు సాధారణంగా వచ్చే వార్షిక మార్కులతో సంబంధం లేకుండా అదనంగా 20 మార్కులు ఇవ్వనుంది. దీంతో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడటమే కాకుండా మొక్కల పెంపకాన్ని బాధ్యతగా చేపట్టి భావితరాలకు భవిష్యత్ ఇవ్వనున్నారని నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హరితహారంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలనే ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని వారంటున్నారు. విద్యార్థులే కాక స్వచ్ఛంద సంస్థలను సైతం భాగస్వాములను చేసి ప్రోత్సాహక బహుమతులు అందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.



ఆధునిక యంత్రాలతో ఖర్చు, సమయం ఆదా

- కర్ణాటక అగ్రికల్చర్ టూర్‌కు వెళ్లిన తెలంగాణ బృందం
- యంత్రాలపై అవగాహనలో పాల్గొన్న మోత్కూరు సింగిల్ విండో చైర్మన్

మోత్కూరు : కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయానికి వినియోగిస్తున్న ఆధునిక వ్యవసాయ యంత్రాలను పరిశీలించి వాటి వినియోగంపై అవగాహనను పెంచుకోవడానికి మన రాష్ట్రం నుంచి కర్ణాటక వెళ్లిన బృందంలో అధికారులతో పాటు టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ అగ్రికల్చర్ అండ్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాన్ని, జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు ఆధునిక యంత్రాలతో సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను ఈ బృందం పరిశీలించింది. విత్తనాలు విత్తే యంత్రాన్ని, హైడ్రాలిక్ సిస్టమ్ ద్వారా ఏ మాత్రం ఎత్తు, పల్లాలు లేకుండా లెవలింగ్ చేసే యంత్రాన్ని, పత్తి చేను ఎంత ఎత్తు పెరిగినా సరే స్ప్రే చేయగలిగే యంత్రాన్ని, సోలార్ స్ప్రేయర్లను వారు పరిశీలించారు. వాటి పని తీరుపై ఆ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతచార్ వారికి అవగాహన కల్పించారు. మన రాష్ట్రంలో వరి పంటకు నారు పోసి, బురద దుక్కి తయారు చేసి నాటు వేస్తారు. అక్కడ మెట్ట పంటలకు దున్నినట్టుగా పొడి దుక్కి దున్ని, దుక్కిలోనే సాళ్లలో వరి విత్తనాలు విత్తుతారు. బురద ఉండదు. వరి విత్తనాలు మొలకెత్తాక అవి వర్షాధారంతో పండుతుందని, వర్షాభావం ఏర్పడినప్పుడు నీటి వసతి ఉంటే ఆరు తడులు ఇస్తే సరిపోతుందని రైతులు తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను వినియోగిస్తేనే ఖర్చు, సమయం ఆదా అవుతుందని, ఇంతో అంతో మిగులుతుందని చెప్పారు. కర్ణాటక వెళ్లిన బృందంలో ఆగ్రో చైర్మన్ కిషన్‌రావు, ఇరిగేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, హౌసింగ్ చైర్మన్ భూమారెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, ఏడీ శ్యాంసుందర్‌రెడ్డి, ఆగ్రోస్ ఆర్ఎం వెంకన్న ఉన్నారు.


విత్తనాలు వేసే యంత్రాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ బృందం


సోలార్ స్ప్రేయర్లను పరిశీలిస్తున్న తెలంగాణ బృందం


యంత్రాల పనితీరును వివరిస్తున్న కర్ణాటక యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతచార్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

చౌటుప్పల్ టౌన్: పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ అన్నారు. చౌటుప్పల్ మండలకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పారిశుధ్యవారోత్సవాల కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంకావాలన్నారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ఆర్డీవోవెంట తహసీల్దార్ షేక్ అహ్మద్ ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని లింగారెడ్డిగూడెంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం, మర్లమైసమ్మ తల్లి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలన్నారు. గ్రామ దేవతలు గ్రామానికి రక్షణగా ఉంటారన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. మర్లమైసమ్మ, ముత్యాలమ్మలకు నైవేథ్యం సమర్పించారు. మర్లమైసమ్మ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. బంధువుల రాకతో లింగారెడ్డిగూడెం గ్రామం సందడిగా మారింది. కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ బొంగు లావణ్య జంగయ్యాగౌడ్, మాజీ ఎంపీపీ బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, తొర్పునూరి వెంకటేశంగౌడ్, సుర్కంటి రాంరెడ్డి, ఉష్కాగుల అనితరమేష్ గౌడ్ పాల్గొన్నారు.


ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న ఎమ్మెల్యే


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

‘సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి’


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంస్థాన్‌నారాయణపురం: సెప్టెంబర్ 17న జరిగే హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కోట్లాది భారతీయుల నిరంతర పోరాటం, అసమాన త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆగస్టు 15న 1947లో స్వాతంత్ర్యం లభిస్తే హైదరాబాద్ సంస్థానానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న నిజాంపాలననుంచి విముక్తి కలిగిందన్నారు. హైదరాబాద్ సంస్థానం నుంచి విమోచన పొందిన మహారాష్ట్ర, కర్నాటకరాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాలు సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం సెప్టెంబర్ 17 ఉత్సవాలను అధికారంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసోజు వెంకటచారి, జిల్లా నాయకులు బచ్చనగోని దేవేందర్, వంగరి రఘు, ఆత్కూరి రాములు, భాస్కర నర్సింహ, సూరేపల్లి శివాజీ, జక్కర్తి భిక్షపతి, గొల్లూరి యాదయ్య, జనగాం నర్సింహ, సుర్వి రాజు,సుర్వి దామోదర్, సుర్వి వెంకటేష్, సుర్వి సురేష్ పాల్గొన్నారు.

నాలుగో రోజుకు సమ్మె

చౌటుప్పల్ టౌన్: గ్రామీణ తపాల ఉద్యోగుల వేతన సవరణకు నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయలని డిమాండ్‌చేస్తూ చౌటుప్పల్ ఉప తపాల కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. సమ్మెలో యూనియన్ అధ్యక్షుడు నర్సింహచార్యులు, ఉద్యోగులు మసూద్, బీకోజీ, షబ్బీర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

‘గీత కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి’

చౌటుప్పల్ రూరల్: గీత కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్ కోరారు. మండలంలోని ఆరెగూడెంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన గౌడ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బద్దం అంజయ్య, ఉయ్యాల రాములు, బత్తుల లక్ష్మయ్య, ఎరుకల మల్లేష్ గౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, అనంతుల జంగయ్య, అనంతుల అంజయ్య,బొంగు రమేష్, బోయ ప్రభాకర్, బద్దం కృష్ణ, పల్లె లింగస్వామిలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఆదర్శప్రాయమని గౌడ సంఘం మండల అధ్యక్షుడు గుణిగంటి మల్లేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గౌడసంఘం భవనంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో చెర్కు అంజయ్యగౌడ్, బండి యాదగిరిగౌడ్, కొయ్యడ నర్సింహగౌడ్, గుణిగంటి మల్లేష్‌గౌడ్, కండె యాదయ్య, గడ్డం బాల్‌రాజు, మైసగోని వెంకటేష్‌గౌడ్, గుణిగంటి వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

‘ఫొటో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి’

వలిగొండ: ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు ఫొటో గ్రాఫర్ల సంఘం సభ్యులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అంబరీశ, రమేష్, కృష్ణ, విజయ్ కుమార్, మహేష్‌యాదవ్, గణేష్, రంజిత్, మునీందర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చౌటుప్పల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెట్టు రామచంద్రారెడ్డి, వి.మహేష్, ఎ.నరేష్, పి.రవితేజ, నవీన్ పాల్గొన్నారు.

విద్యను కాషాయీకరణ చేస్తున్న ప్రభుత్వం : సీపీఎం

చౌటుప్పల్ టౌన్: ప్రజా వ్యతిరేక విధానాలతో సాగిస్తున్న పరిపాలనను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గోరక్షణ పేరుతో దళితులు, మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్నారని, విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఎం మండలకార్యదర్శి బూరుగు కృష్ణా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, ఎంపీటీసీ బద్దం అంజయ్య, మాజీ సర్పంచ్ నార్లకొండ సత్తయ్య, నాయకులు కీసరి అరుణ, కీసరి నర్సి రెడ్డి, సైదులు, బాలయ్య పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు.


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వలిగొండ: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేముల మహేందర్, మండల కార్యదర్శి మద్దెల రాజయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆరోపించారు. దేశంలో దళితులు, మైనార్టీలు, పేద ప్రజలపై అనేక దాడులు కొనసాగిస్తూ గోరక్షణ లాంటి ప్రైవేటు సైన్యంతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండలనాయకులు మెరుగు వెంకటేశం, పల్సం స్వామి, దొడ్డి భిక్షపతి, యడవెల్లి నర్సింహ, వరికుప్పల శంకరయ్య, జగ్జీవన్‌రాం, వెంకటయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు

వలిగొండ: మండలంలోని నెమలికాలువ, రెడ్లరేపాక, చిత్తాపురం గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల సవరణకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భీంపాక యాదయ్య మాట్లాడుతూ తప్పుల్లేకుండా రెవెన్యూ రికార్డులను తయారు చేయడమే ఈ గ్రామ సభలనుద్ధేశమని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారెడ్డి, వీఆర్వోలు నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

‘దళితుల అభివృద్ధికి పెద్దపీట’

చౌటుప్పల్: దళితుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్ అన్నారు. టీఆర్ఎస్వీ సమావేశం శనివారం మండలకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈనెల 17 నుంచి 18వరకు బుకింగ్ చేసుకున్న వారికి శనివారం గ్యాస్ సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

వృద్ధుల సంక్షేమానికి
చేయూతనివ్వాలి

చౌటుప్పల్ రూరల్: వృద్ధుల సంక్షేమానికి ప్రతిఒక్కరూ చేయూతనందించాలని ఆసరా ఫౌండేషన్ చైర్మన్, నారాయణపురం జడ్పీటీసీ బొల్ల శివ శంకర్ అన్నారు. తంగడపల్లిలో శివసేన యూత్ ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులకు చేతికర్రలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ చిల్లా సాయిలు, సర్పంచ్ ఎం.దయాకరచారి పాల్గొన్నారు.


చేతి కర్రలు అందజేస్తున్న దృశ్యం

పోచంపల్లిలో అధికారుల బృందం

● మగ్గాల పరిశీలన ● చేనేత కార్మికుల స్థితిగతులపై ఆరా ● పర్యాటక మ్యూజియం సందర్శన

భూదాన్‌పోచంపల్లి: హైదరాబాద్‌లోని ‘స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా’ ఆధ్వర్యంలో తొమ్మిది మంది అంతరాష్ట్ర అధికారుల బృందం క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం భూదాన్ పోచంపల్లిని సందర్శించింది. స్టాఫ్ కాలేజ్‌ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లోని జనరల్ మేనేజ్‌మెంట్‌లో 15రోజులపాటు శిక్షణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మార్కెటింగ్, టూరిజం, వస్త్ర ఎగుమతి అంశాలను పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చారు. మండలకేంద్రంలోని భద్రావతీనగర్ కాలనీ సందర్శించి కార్మికుల గృహాలను, చేనేత మగ్గాలను వారి పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర తయారీని అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోచంపల్లి గ్రామీణ పర్యాటక కేంద్రంలోని మ్యూజియం సందర్శించారు. లీవ్‌టుక్లాత్ ప్రాసెస్ యూనిట్‌ను, చేనేత వస్త్ర తయారీ ప్రక్రియలను తెలిపే ఫొటో గ్యాలరీ వీక్షించారు. అనంతరం పోచంపల్లి చేనేత సహకార సంఘం విక్రయశాలలోని చేనతే వస్త్రాల డిజైన్లను పరిశీలించారు. చేనేత వస్త్రాల ఉత్పత్తి, మార్కెటింగ్ విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో యూపీ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన అధికారులు ఉన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ ప్రణతి పాల్గొన్నారు.




చేనేత ఉత్పత్తులను పరిశీలిస్తున్న బృందం

మట్టి గణపతే మహాగణపతి





బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలు

(కలెక్టరేట్, సూర్యాపేట/కోదాడ రూరల్)

ఎలాంటి కార్యమైనా ప్రారంభించే ముందు విఘ్నాలు తొలగాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని ముందుగా వినాయకుడిని పూజిస్తుంటాం. అలాంటిది మానవ మనుగడకే ముప్పు వాటిల్లజేసే "ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్"తో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి వాతావరణాన్ని కలుషితం చేసున్నాం. వినా యక చవితి తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరిగే ఉత్సవాలు. పల్లెల నుంచి పట్టణాల వరకు ప్రతివీధిలో గణేష్ విగ్రహాలను నెలకొల్పడం సాంప్రదాయం. కానీ, గణేష్ విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసినవే ఎక్కువగా నెలకొల్పుతుంటారు. వీటివల్ల పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉంది. అందుకోసం బంకమట్టితో చేసిన విగ్రహాలు ఎంతో మేలని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో పీవోపీ విగ్రహాలను నియంత్రించేందుకు కలెక్టర్



విగ్రహాల తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్

కడవేరు సురేంద్రమోహన్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకోసం ప్రభుత్వం నుంచే బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలను అందించేందుకు చర్యలు చేపట్టారు. దీని ద్వారా పీవోపీ విగ్రహాలను తగ్గించి.. పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చనే భావనతో మట్టి విగ్రహాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశారు.

మట్టి విగ్రహాలతో ప్రయోజనం

బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో వాతావరణ కాలుష్యం ఉండదు. నిమజ్జనం చేసిన అనంతరం త్వరగా కరిగిపోతాయి. ఈ విగ్రహాల తయారీలో ఎలాంటి రసాయన పదార్థాలు ఉపయోగించకపోవడంతో జల కాలుష్యం ఉండదు. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలగదు. అందుకోసం బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలను జిల్లాలో ఈ ఏడాది వినాయక చవితి పండుగకు నెలకొల్పాలని కలెక్టర్ సురేంద్రమోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు.



జిల్లాలో 10 వేల విగ్రహాల పంపిణీ

జిల్లాలో వినాయక చవితి సందర్భంగా పీవోపీ విగ్రహాలను నెలకొల్పడాన్ని తగ్గించేందకు కలెక్టర్ సురేంద్రమోహన్ 10వేల మట్టి విగ్రహాలను జిల్లావ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రతి మండలానికి రెండు పెద్ద విగ్రహాలు, 500చిన్న విగ్రహాలను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే సూర్యాపేట, కోదాడల్లో మట్టి విగ్రహాలను తయారు చేసే తయారుదారులకు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఆదేశించారు. అంతేగాక హైదరాబాద్ నుంచి మరికొన్ని మట్టి వినాయక విగ్రహాలను తెప్పించనున్నారు.

మందకొడిగా విగ్రహాల అమ్మకాలు

ఈ ఏడాది వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాల్సిన ప్రజలు గ్రామాల్లో కరవు చాయలు నెలకొనడంతో పండుగ వాతావరణం పూర్తిగా కొరవడింది. గత సంవత్సరంలో ఇదే సమయంలో పెద్దఎత్తున వారం రోజుల ముందు నుంచే విగ్రహాల కొనుగోలు, మండపాల నిర్మాణంతో గ్రామాల్లో వారం రోజుల నుంచే పండుగ వాతావరణం నెలకొనివుండేది. పిల్లలు, పెద్దలు పుస్తకాలు పట్టుకుని వీధుల వెంట చందాల కోసం తిరుగుతూ కనిపించేవారు. బావులు, బోర్ల కింద గ్రామాల్లో కొద్దో గొప్పో నాట్లు వేశారు. 80 శాతం పైగా భూములు బీడు భూము లుగా దర్శనమిస్తున్నాయి. చవితి పండగపై యువకుల్లో సైతం ఆనందం సన్నగిల్లింది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో 10 నుంచి 20వ రకు విగ్రహాలు ఏర్పా టు చేసేవారు. ఇందుకోసం దాతల నుంచి చందాలు సేకరించేవారు. ఈ సంవత్సరం ఒక్కో గ్రామంలో 3 నుంచి 5 విగ్రహాలు ఏర్పా టు చేయడం మహా కష్టం గా ఉందన్నారు. ప్రతి ఏడాది ఇప్పటివరకు సగం పైగా విగ్రహాలు కొనుగోళ్లు జరిగేవి.



పీవోపీ విగ్రహాలతో ముప్పు

'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' విగ్రహాల వల్ల ముప్పు వాటిల్లనుంది. పీవోపీ విగ్రహాలు పలు రసాయన పదార్థాలతో తయారు చే స్తారు. ఆ రసాయనంలో జిప్సం, సల్ఫర్, పాస్ఫరస్, మెగ్నీషియం, మెర్క్యూరీ, కాడ్మియం, ఆర్సెనిక్, కార్బన్ వంటి హానికరమైన రసాయనాలతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇలా తయా రు చేసిన విగ్రహాలను చెరువులు, కాల్వల్లో నిమజ్జనం చేయడం వల్ల జలకాలుష్యం జరు గుతుంది. దీని ద్వారా జలచరాలు మృత్యువాతకు గురవుతాయి. అంతేగాక భూగర్భజలాలలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉంది. చేపలు, జంతువులు, ఆ నీటిని తాగడం.. చేపలు తినడం వల్ల ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్ర మాదం ఉంది. అదేవిధంగా టైఫాయిడ్, హెపటైటిస్, కలరా, గ్యాస్ట్రిక్ సమస్యలు, డయేరియా, చర్మవ్యాధులు, కంటి వ్యాధులు వచ్చే అవకశాలు ఉంటాయి.



పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి





పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి. గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తులు పీవోపీతో తయారు చేసిన విగ్రహాలను నెలకొల్పడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. ఇప్పటికే వందల కోట్లతో చెరువులను అభివృద్ధి చేసుకున్నాం. తిరిగి ఆ చెరువుల్లో పీవోపీతో తయారు చేసిన విగ్రహాలను వేయడం వల్ల చెరువులు కాలుష్య కోరల్లో చిక్కుకోనున్నాయి. ఈ ఏడాది జిల్లాలో 10వేల మట్టి విగ్రహాలను ఉచితంగా అందిం చేందుకు చర్యలు చేపట్టాం. ఇళ్లల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజించాలనుకునే వారికి కూడా అందిస్తాం. అందుకోసం జనహిత కాల్ సెంటర్ నెం.9494181920కు ఫోన్‌చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

- కె.సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్

ఈ ఏడాది 20శాతం కూడా అమ్మకాలు జరగలేదని రాజస్థాన్‌కు చెందిన తయారీ దారులు రామన్, చేతన్ అన్నారు. తమ్మర పం చాయతీ పరిధిలోని ఆశోక్‌నగర్‌లో గణేష్ విగ్రహాల తయారీని గత 6నెలల కింద ప్రారంభించామన్నారు. గతేడాదిలో ఇదే సమయం లో 200విగ్రహాలు అమ్ముడుపోగా, ఈ ఏడాది 80 వరకు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఈ సంవత్సరం కరువు ఛాయలు ఏర్పడడం వల్ల తాము పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదో అని తయారీ దారు లు ఆందోళన చెందుతున్నారు.

సండే సెలబ్రిటీ
SUNDAY CELEBRITY

శిఖరాన్ని జయించిన గిరిపుత్రులు

లక్ష్యం ఎంత పెద్దదైనా సంకల్పం ముందు బలాదూరే అని నిరూపించారు ఉమ్మడి జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు. వ్యవసాయ అధారిత కుటుంబా లకు చెందిన ఆ ఇద్దరు తమలోని ఆసక్తిని పట్టుదలగా మార్చుకుని ఆఫ్రికా ఖండంలోని 19,431 అడుగుల ఎత్తైన 'కిలిమంజారో' పర్వతాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పాట్లావత్ అరుణ్‌నాయక్, పాత్లిమా శ్రీకుమార్‌నాయక్ పర్వతారోహణ ముగించుకుని భువనగిరి వచ్చిన ఆ ఇద్దరికి ఆత్మీయ స్వాగతం లభించింది. చదువుకుంటున్న కళాశాలలో శుక్రవారం అడుగిడిన వారిద్దరికి అభినందనలు వెల్లువెత్తాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

● భువనగిరి టౌన్





- **ఎవరెస్ట్ తదుపరి లక్ష్యమంటున్న ఇద్దరుమిత్రులు**
- **పట్టుదలతోనే విజయ తీరాలకు చేరామంటున్న అరుణ్, శ్రీకుమార్**



అందరికీ భిన్నంగా కనిపించే లక్ష్యంతో సాహస క్రీడల్లో ప్రా చుర్యం పొందిన పర్వతారోహణను ఎంచుకున్నట్లు అరుణ్, శ్రీకుమార్ చెబుతున్నారు. ఇద్దరు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారైన ప్పటికీ భువనగిరిలోని సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకు కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతూ ఎస్సీ బాలుర జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నారు. పర్వతారోహణపై భువనగిరి ఖిల్లాపై కోచ్ బి.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక శిక్షణ పొందారు. అనంతరం ఆశ్రమ పాఠశాల సొసైటీ సహకారంతో పదో తరగతి చదువుతున్న క్రమంలో డార్జిలింగ్‌లోని 17వేల ఫీట్ల ఎత్తుగల రెనాక్ పర్వతాన్ని అధిరో హించారు. 2017 వేసవిలో ఉత్తర ఖండంలోని నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటరింగ్ ఆధ్వర్యంలో 5,670 అడుగుల ఎత్తుగల డి-కె డి-2 పర్వతంపై నెలరోజుల పాటు ఆడ్వాన్స్ కోర్సు పూర్తిచేశారు. తాజాగా ఏపికి చెందిన టీంలీడర్ రఘునాథ్‌రెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరించడంతో అతడి నేతృత్వంలో 15మందితో కూడిన బృందంతో కలసి ఆగస్టు 14న కిలిమంజారో పర్వత శిఖరానికి చేరుకున్నారు.





పయనం సాగిందిలా...

ఈనెల 10న ఫూట్ రోడ్డులో 8కిలోమీటర్ల నడక మార్గంలో కిలిమంజారో సమీపంలోని హరాంబో కురే చేరుకున్నారు. జీరో డిగ్రీ సెల్సిగ్రేడ్ చలిలో రాత్రి అక్కడే గడిపారు. మరుసటి రోజు బిస్కెట్లు, డ్రై ఫ్రూట్స్ తదితర ప్యాకింగ్ ఆహార పదార్థాలు, పర్వ తారోహణ సామాగ్రితో కూడిన ఏడు కిలోల బరు వును మోస్తూ.. చలిగాలుల నడుమ 'కిలి మంజారో' పర్వతం బేస్ క్యాంప్ కిబోహార్ చేరుకుని రెండు రోజుల వ్యవధిలో సుమారు 4,200మీటర్ల ఎత్తు వరకు వెళ్లారు. కానీ, వాతావరణం అనుకూ లించకపోవడంతో తిరిగి బేస్ క్యాంపునకు చేరుకు న్నారు. మరుసటి రోజు 13న ఉదయం రెండో ప్రయత్నంగా పర్వతారోహణ ప్రారంభించి..

14న ఉదయం 5.56నిమిషాలకు లక్ష్యాన్ని చేరుకుని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. భువనగిరి రాక్ క్లైంబింగ్ స్కూల్ ప్రిన్సిపల్ జి.శేఖర్ బాబు, మిత్రుడు సరగడ కరుణ్ ప్రోత్సా హంతోనే లక్ష్యాన్ని సాధించి నట్లు, తమ తదుపరి టార్గెట్ ఎవరెస్ట్ అంటున్నా ఆ ఇద్దరు మిత్రుల అనుభూతులు వారి మాటల్లోనే...

నిరాశ నుంచి విజయం వైపు



మా స్వగ్రామం నాగార్జునసాగర్ మండలం పిల్లిగూడ తండా అమ్మానాన్న లోక్‌పతి - శాంతి అక్క డే వ్యవసాయం చేస్తున్నారు. 2014లో ఎవరెస్ట్ అధిరోహణకు పూర్ణ, ఆనంద్‌తోపాటు నేను ఎన్నికయ్యాను. కానీ, చివరి దశలో ఫిట్‌నెస్ కారణంగా బృందం నుంచి నన్ను తప్పించారు. అప్పటినుంచి నాలో పెరిగిన పట్టు దల ఫలితమే కిలిమంజారో పర్వతారోహణ.

- శ్రీకుమార్

పట్టుదలతో సాధించా




మా స్వగ్రామం డిండి మండలం తవ్లాకాపూర్ గ్రామం కొత్తతండా. అమ్మానాన్న చందు- నిర్మల వ్యవసాయం చేస్తారు. తమ్ముడు సాయిప్రతాప్ ఆశ్రమ పాఠశా లలో తొమ్మిదో తరగతి చదు వుతున్నాడు. చిన్నప్పటినుంచే అందరిలోకి భిన్నంగా కనిపించేందుకు చేసిన ప్రయత్నమే పర్వతారో హణ. లక్ష్యానికి వంద ఫీట్ల దూరంలో ఉన్నప్పుడు ఆక్సిజన్ అందక తీవ్ర ఇబ్బందికి గురయ్యాను.

- అరుణ్



సల్లంగ సూడమ్మా.. ముత్యాలమ్మా..

- ***కోర్కెలు తీర్చే కల్పవల్లి పోచమ్మ తల్లి***
- ***ప్రతిఏటా శ్రావణమాసంలో బోనాల జాతర***
- ***జాతరకు భారీ ఏర్పాట్లు పూర్తి***
- ***లక్షమంది భక్తులకు సౌకర్యాలు***
- ***ప్రభలతో ప్రదర్శనలు చేయనున్న రైతులు***
- ***500ఏళ్లుగా పోచమ్మ జాతర***





(హుజూర్‌నగర్)

తెలంగాణ జిల్లాలో అతిపెద్ద జాతరలో ఒకటిగా పిలువబడే ముత్యాలమ్మ జాతరకు ముహూర్తం కుదిరింది. మరికొద్ది గంటల్లో శతాబ్దాల కాలం నాటి పోచమ్మ ఆలయంలో ముత్యాలమ్మ జాతర ప్రారంభం కానుంది. "సల్లంగ సూడు గంగమ్మ తల్లీ" అంటూ భక్తులు ముత్యాలమ్మను కొలిచే క్షణం ఆసన్నమైంది. హుజూర్‌నగర్‌లో మూడురోజుల ముత్యాలమ్మ జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం పెద్దముత్యాలమ్మ (పోచమ్మతల్లి), సోమవారం చిన్న ముత్యాలమ్మ, గురువారం కనకదుర్గమ్మకు ప్రభలు కట్టి ఘనంగా జాతర నిర్వహించనున్నారు. ప్రతిరోజు జాతరకు లక్షమంది భక్తులు హాజరుకానున్నారు. 5శతాబ్దాలుగా ప్రతి ఏడాది శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి, ముత్యాలమ్మ, మద్దిరావమ్మ, అంకమ్మ, మహాలక్ష్మమ్మ దేవతా మూర్తులు పూజలందుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గురువారం జాతరకు సూచకంగా చల్లగుడి ఎత్తారు. దీంతో ఇక ముత్యాలమ్మ జాతరకు బ్రహ్మ ముహూర్తం ఖరారు చేశారు. ఎంతో మహిమాన్వితం కలిగిన ముత్యాలమ్మ, పోచమ్మతల్లి దేవతల జాతరకు పోలీస్, రెవెన్యూ, నగర పంచాయతీ యంత్రాంగం భారీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ ఆలయానికి సుమారు 500ఏళ్ల చరిత్ర ఉంది. పోచమ్మ అంటే ముత్యాలమ్మ అని పిలుస్తారు. అసలు హుజూర్‌నగర్‌ను పూర్వం పోంచర్ల అని పిలిచేవారు. ఇప్పటికీ నైజాం నవాబుల రికార్డుల్లో హుజూర్‌నగర్ పేరు పోంచర్లగా ఉంటుంది. హుజూర్‌నగర్‌లోని ముత్యాలమ్మ చెరువులో పడమట దిక్కున పోచమ్మ దేవాలయం నిర్మించారు. గ్రామదేవతగా పిలుస్తున్న ముత్యాలమ్మ(పోచమ్మ) తల్లి చల్లని దీవెనలతో భక్తులు ఆధ్యాత్మికతతో వాతావరణంలో విలసిల్లుతున్నారు.

ముత్యాలమ్మ (పోచమ్మ) తల్లి చరిత్ర

పట్టణంలోని ఊరచెరువులో వెలిసిన ముత్యాలమ్మతల్లి(పోచమ్మ) తల్లి ఆలయానికి 500 ఏళ్ల చరిత్ర ఉంది. నాడు పోచమ్మతల్లి విగ్రహాన్ని కొంతమంది హుజూర్‌నగర్ (పోంచర్ల) గ్రామం మీదుగా ఎడ్లబండ్లపై తీసుకెళుతుండగా, బండి శిరస్సు విరగగా, దీంతో భక్తులు బండి శిరస్సును చేసి తిరిగి బండికట్టే సమయంలో పోచమ్మతల్లి తాను ఇక్కడే కొలువు తీరతానని, తన పేరుమీదే పోంచర్ల అనే నామకరణం జరిపి భక్తుల కోర్కెలు తీరుస్తానని చెప్పడంతో విగ్రహాన్ని అక్కడే వదిలివెళ్లారు. పోచమ్మ తల్లి గ్రామపెద్దల కలలో కనిపికి ముత్యాలమ్మ తల్లిగా ఇక్కడ భక్తులతో సేవలందుకుంటానని చెప్పగా, పట్టణంలో గుడినిర్మించినట్లు చరిత్ర. నాటి నుంచి ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ముత్యాలమ్మ తల్లికి రైతులు ప్రభలతో ప్రదర్శన చేసి, బోనాలు సమర్పించి, మేకలు, గొర్రెలు, కోళ్లను బలివ్వడం సాంప్రదాయంగా వస్తోంది. అంతకుముందే గ్రామంలో ముత్యాలమ్మతల్లి ఉండగా, ఆమెను మరొకచోట ప్రతిష్ఠించి ఆ దేవతను చిన్న ముత్యాలమ్మ తల్లిగా, పోచమ్మను పెద్ద ముత్యాలమ్మగా నామకరణం చేస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా, చిన్న ముత్యాలమ్మ ఆలయంలో ముత్యాలమ్మతోపాటు మద్ది రావమ్మ, అంకమ్మ దేవాలయాలను నిర్మించగా పెద్ద ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో పోచమ్మతల్లి, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ ఆలయాలు నిర్మించి పూజలు చేస్తున్నారు. గుడి ఎదుట పోతురాజు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఏటా వేలమంది రైతు కుటుంబాలు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లకు ప్రభలు కట్టి ప్రదర్శన చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 28న నిర్వహించే జాతరకు రైతులు ప్రభలు కట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, నాటి నుంచి నేటివరకు ఎంతో వైభవోపేతం గ్రామస్థులు ముత్యాలమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పోచమ్మతల్లి జేజేలు అందుకుంటుంది.



డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్తాన్, నైజీరియా, పాకిస్తాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్నం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబిఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ డురోకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బాదాలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



